నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శుక్రవారం | సెప్టెంబర్ 15, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిరుపేదలకు న్యాయం

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు

కాంగ్రెస్స్ ప్రభుత్వం లోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్జున సాగర్ నియోజక వర్గ ఇంచార్జి కుందూరు జయావీర్ రెడ్డీ అన్నారు. గురువారం మండలం లోని గుంటిపల్లి గ్రామం లో కంచర్ల సీతారాం రెడ్డీ అధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సుమారు వంద కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయిన కార్యకర్తలను పార్టీ లోకి ఆహ్వానించి వారికీ కండువాలు కప్పి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 9 ఎండ్ల కాలం లో చెప్పిట్టిన అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత అన్నీ వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ నెల 17న తుక్కుగుడ లో జరగనున్న బారి బహిరంగ సభ నూ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి మట్టారెడ్డీ రాష్ట యువజన కార్యదర్శి యడవల్లి వల్లభ్ రెడ్డీ మండల అధ్యక్షుడు అంకతి సత్యం చేకూరి వంశీ నర్సింగ్ విజయ్ కుమార్ శివ మారయ్య విశ్వనాదుల రమేశ్ తదితులున్నారు.

సామూహిక శాంతి పూజ మహొత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-నాంపల్లి

ఈనెల 29న హైదరాబాదులోని సాగర్ కాంప్లెక్స్ శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం నందు నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పీఠ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మోల్లూరి నవీన్ శర్మ చేతుల మీదుగా జరిగే సామూహిక మహాకాల సర్ప సహిత ఆశ్లేష నక్షత్ర యమక సర్ప శాంతి పూజ మహొత్సవ ఆహ్వానం పత్రికను బుధవారం నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి ఆవిష్కరించారు. శాంతి పూజను 500 జంటలతో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో యన్నం మధుసూదన్ రెడ్డి, ఏడుదోడ్ల ప్రభాకర్ రెడ్డి, పుల్లయ్య, రవి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ -చిట్యాల టౌన్

చిట్యాల జాతీయ రహదారిపై అండర్ పాసింగ్ వే బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే చేపట్టి, రోడ్డు ప్రమాదాలు నివారించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో గురువారం ఆ ఎర్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జాతీయ రహదారి విస్తరణ సమయంలోనే అండర్ పాసింగ్ వే ఉండాలని, లేదా చిట్యాల పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మించాలని సూచించినా కొంతమంది వ్యాపారులు, కొన్ని వర్గాల ప్రజలు అంగీకరించకపోవడం వలన ఇప్పుడున్న రోడ్డు నిర్మించారని అన్నారు. ఈ రోడ్డుపై రద్దీ ఎక్కువగా ఉండటం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అండర్ పాసింగ్ వేకు బడ్జెట్ కేటాయించినా సకాలంలో నిర్మాణ పనులు చేపట్టకపోవడం వల్ల ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, పెంజర్ల సైదులు,పార్టీ మండల కమిటీ సభ్యులు నారబోయిన శ్రీనివాసులు, రుద్రారపు పెద్దలు, కత్తుల లింగస్వామి, శీలా రాజయ్య, ఆవిశెట్టి నరసింహ, గట్టయ్య, ఐతరాజు యాదయ్య, జొర్రీగల వెంకన్న, జిట్ట స్వామి , రుద్రవరం మహేష్, ఆంజనేయులు,రమేష్, కాంగ్రెస్ నాయకులు జడల చిన్న మల్లయ్య, బోడ శీను, బీఎస్పీ నకిరేకల్ ఇంచార్జీ



మేడి ప్రియదర్శిని ,గ్యార మారయ్య శేఖర్ ,జిట్ట నరసింహరాజు, ప్రశాంత్, బిజెపి జిల్లా నాయకులు చికిలమెట్ల అశోక్, టిడిపి జిల్లా నాయకులు శేపూరి సుదర్శన్,అధికార బీ.ఆర్.యస్.మండల నాయకులు గుండెబోయిన సైదులు, వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ రుద్రారపు బిక్షపతి, వివిధ ప్రజా సంఘాల నాయకులు వెంకన్న,గండమళ్ళ రాములు, నోముల పురుషోత్తం సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులకు సన్నద్ధం కావాలి



- అధికారులు విధులపై స్పష్టత కలిగి ఉండాలి
- పర్యవేక్షణ కోసం 179 మంది సెక్టార్ అధికారులు
- 541 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు
- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎన్నికల సంఘం మార్గదర్శకాలు,నిబంధనలు అనుసరించి రానున్న సాధారణ ఎన్నికల్లో ఎన్నికల విధులను ఎన్నికల అధికారులు సమన్వయంతో, సమర్థ వంతంగా నిర్వహించే విధంగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అర్.వి. కర్ణన్ అన్నారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రం లో జి.యం. కున్వెన్షన్ పంక్షన్ హాల్ లో అర్. ఓ.లు, ఏ.అర్. ఓ.లు, సెక్టార్ అధికారులు,జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు,పోలీస్ అధికారులు,పోలీస్ సెక్టార్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ లో ఎన్నికలకు ముందు,ఎన్నికల పోలింగ్ సందర్భంగా,పోలింగ్ అనంతరం వివిధ స్థాయిలలో ఎన్నికల విధులు నిర్వహించ వలసి ఉంటుందని,జిల్లా స్థాయి నుండి మండల ,గ్రామ స్థాయి వరకు ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు,సిబ్బంది ఎన్నికల కమిషన్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని, తమ విధులను నిబద్ధత తో నిర్వహించాలని అన్నారు. ఎన్నికల లో నిర్వహించవలసిన విధులు,బాధ్యతలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ వివరించారు. ఎన్నికల లో సెక్టార్ అధికారుల విధులు చాలా ప్రాముఖ్యతతో ఉంటాయని ఎలాంటి అలసత్వం లేకుండా ఎన్నికల నిర్వహణకు సమేతంగా కావాలన్నారు. జిల్లాలో ఉన్న ఆరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధులు పర్యవేక్షణకు 179 మంది సెక్టార్ అధికారులను,పోలీస్ సెక్టార్ అధికారులను నియమించా మని తెలిపారు.ఒక సెక్టార్ పరిధి లో 10 నుండి 12 పోలింగ్ స్టేషన్ లు ఉంటాయని తెలిపారు.జిల్లాలో 1766 పోలింగ్ కేంద్రాలకు గాను 541 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించి నట్లు తెలిపారు. ఎస్.పి.అపూర్వ రావు మాట్లాడుతూ ఎన్నికల లో పోలీస్ శాఖ ద్వారా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.సరిహద్దు రాష్ట్రాలు ,జిల్లాల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నట్లు తెలిపారు అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఎన్నికల ముందు.,ఎన్నికల సందర్భంగా,ఎన్నికల పోలింగ్ అనంతరం అధికారులు,సెక్టార్ అధికారులు,పోలీస్ అధికారులు నిర్వహించ వలసిన బాధ్యతలు గురించి అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్,జె.శ్రీనివాస్ ,అర్డిఓలు,డిఎస్పిలు,పోలీస్ అధికారులు సెక్టార్ అధికారులు,నోడల్ అధికారులు,ఎంపిడిఓలు,తహశీల్దార్ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఆర్డీవో చెన్నయ్య, డీఎస్పీ వెంకటగిరి కోరారు. గురువారం స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18న వినాయక చవితి పండుగ ఉన్నందున ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలన్నారు. మండపం వద్ద అన్నీ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాత్రి 10 గంటల లోపు మైకులను బంద్ చేయాలన్నారు. ప్రతిరోజు రాత్రి వేళలో మండపం వద్ద ఒకరిని గస్తీ పెట్టాలని, డీజే పెట్టకూడదని కోరారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. వినాయకుడి మండపం వద్ద పోలీసు, విద్యుత్, మున్సిపల్ అధికారుల అనుమతి తీసుకోవాలని కోరారు. శోభయాత్ర ముందు నిమజ్జనం ప్రాంతాన్ని ముందుగాలే పోలీసులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరు నగర్ భార్గవ్, మౌలానా జావిద్, పురుషోత్తం రెడ్డి, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మాదిగలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

కేంద్ర ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనిమహాజన సోషలిస్టు పార్టీ నల్లగొండ జిల్లా ఇన్చార్జి ఆడెపు నాగార్జున మాదిగ అన్నారు .గురువారం స్థానిక బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎం.ఎస్.పి ,ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ ఎఫ,ఆధ్వర్యంలో నిర్వహిం చి న రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి పోతం సహదేవుడు, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, చందు నాయక్, భాస్కరాచారి, మారుపాక గోపాల్, నాగరాజు మాదిగ, మారేపల్లి యాదగిరి మాదిగ, సందే ఏసు మాదిగ, సాయి, శ్రీనివాస్, పరుశురాం, నాగయ్య హరికృష్ణ, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మునుగోడు..

మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన గోలి లక్ష్మయ్య అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి మంజూరైన 24 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం ఆ గ్రామానికి చెందిన బిఆర్ఎస్వి నాయకులు పగిళ్ళ రాము బాధితుడు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో మునుగోడు నల్గొండ నియోజకవర్గాల స్థానాలలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు..ఈ కార్యక్రమం లో గోలి రాజు పాల్గొన్నారు.

ఆడపిల్లల్లు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ- త్రిపురారం

గురువారం నాడు త్రిపురారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బేటి పడావో బేటి బచావో కార్యక్రమం (ఐసిడిఎస్) అంగనవాడి ఆధ్వర్యంలో నిర్వహించి మాట్లాడారు. పాఠశాలలోని ఆడపిల్లల్లో ఆత్మస్థైర్యం పెరగాలంటే బాగా చదువుకుని అన్ని రంగాలలో మగవారితో దీటుగా రాణించగలరన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు షేక్ ఫరీధా బేగం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేతపల్లి మండలం రాయపురంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని చర్చి ఫాదర్ జోసఫ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్ రౌతు వీరబ్రహ్మం. క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, డిస్ట్రిక్ కమిటీ చైర్మన్ లు బొల్లం శోభా కృష్ణమూర్తి, నెమరు గొమ్ముల రామ్మోహన్ రావు, జోన్ చైర్మన్ రావిరాల అశోకు, ప్రధాన కార్యదర్శి అండెం వెంకటేశ్వర్లు, కోశాధికారి వరాకాంతం నారాయణరెడ్డి, కందాల లక్ష్మీనారాయణ రెడ్డి, గుండ్లపల్లి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-వేములపల్లి

పోషకాహారం పై గర్భిణులు, బాలింతలు ,అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎన్ఎస్పి క్యాంపులో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణులు ,బాలింతలు ,చిన్నారులు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాహారం లభించే పదార్థాలు తీసుకోవాలన్నారు. కరివేపాకు, మునగాకు, మునగ కాయలు, క్యారెట్స్, మిల్లెట్స్ అధిక పోషకాహారం కలిగి ఉంటాయని వాటిని తరచుగా ఆహార పదార్థాల్లో వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు రోజా, శోభ, రజిత, శశికళ, పద్మ, జయమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మీ పేదలకు వరం

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం అని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిండి మండలానికి చెందిన 60మందికి రూ.60లక్షలు కళ్యాణ లక్ష్మీ చెక్కులను, చీరలను పంపిణీ చేసి మాట్లాడారు. కళ్యాణ లక్ష్మీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు. ప్రభుత్వ పథకాల ద్వార అత్యధికంగా దేవరకొండ నియోజకవర్గ ప్రజలు లబ్దిపొందడం జరిగిందన్నారు. ఆడబిడ్డ వివాహానికి ఆర్థికంగా ఆదుకొని ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని అన్నారు. ప్రతీ పేదింటి ఆడబిడ్డకు పెళ్లికానుకగా 1,00,116ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ సర్కార్ అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్‌రావు, మండల భారాస అధ్యక్షులు, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు, కో-అప్షన్ సభ్యులు జాంగీర్, గొడుగు వెంకటయ్య, ఇంఛార్జి తహసీల్దార్ చంద్రశేఖర్, పెద్దతండ సర్పంచ్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేయాలంటూ దీక్షలు

నవతెలంగాణ-నాంపల్లి

: నాంపల్లి ని రెవిన్యూ డివిజన్ చేయాలని, లేదంటే దేవరకొండ డివిజన్లోనే కొనసాగించాలని, కొత్తగా ఏర్పాటు అవుతున్న చండూరులో కలపవద్దని డిమాండ్ చేస్తూ అఖిలపక్షాలు, నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. ఈ దీక్షలలో బీజేపీ మండల అధ్యక్షుడు పూల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పానుగంటి వెంకటయ్య గౌడ్, గాదెపాక వేలాద్రి, బి.ఎస్.పి నాంపల్లి మండల అధ్యక్షుడు పల్లెటి వినోద్ కుమార్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఊరు పక్క వెంకటయ్య, అంబేద్కర్ యువ కేంద్రం జాతీయ అధ్యక్షుడు గాలెంక గురుపాదం, డోలు దెబ్బ మండల కన్వీనర్ పన్నాల మల్లయ్య యాదవ్, తిరుమణి ప్రవీణ్ కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ ఏరెడ్ల వెంకటరెడ్డి , తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం ఆధ్వర్యంలో నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు రిలే దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ విగ్రహాన్ని పునర్ ప్రతిష్ఠించాలి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మునిసిపాలిటీ ప్రధాన చౌరస్తాలో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహాన్ని రోడ్డు విస్తరణ తర్వాత అక్కడే పున: ప్రతిష్ఠించాలని కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో కమిటీ సభ్యుడు చామల శ్రీనివాస్, టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మునిసిపల్ కమిషనర్ బాలాజీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల లింగాల వెంకన్న, మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస కర్ణాకర్ రెడ్డి, కౌన్సిలర్ గాజుల సుకన్య, మహిళా మండల అధ్యక్షురాలు కొండ అంజమ్మ, బొప్పని యాదగిరి, గార్లపాటి రవీందర్ రెడ్డి, గునగంటి రాజు, మజీద్, రియాజ్ ఖాన్, లతీఫ్, పులిగిల్ల శంకర్, నకిరేకల్ శ్రీను, ఒంటేపాక ప్రసాద్, రాజశేఖర్, నాగయ్య పాల్గొన్నారు.

17న తెలంగాణ విద్రోహ దినంగా జరపండి

నవతెలంగాణ-నకిరేకల్

1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు జరిగింది విమోచనమో, విలీనమో కాదని ముమ్మాటికి విద్రోహమేనని న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు అంబటి చిరంజీవి అన్నారు. గురువారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వందలాది మంది తెలంగాణ ప్రజలు చనిపోతే ఆరోజు విమోచన ఎట్లవుతుందని, అది ముమ్మాటికి విద్రోహమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి వెంకన్న, చెరుకు సైదులు, అంబటి నర్సయ్య, పసుపులేటి సోమయ్య నాగయ్య పాల్గొన్నారు.

'విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఎంఈఓ బాలాజీ నాయక్ తెలిపారు. మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల సమైక్య డివిజన్ అధ్యక్షులు కందాల శ్రీనివాసాచారి, పట్టణ అధ్యక్షులు కుందూరు శ్యాంసుందర్ రెడ్డి, ట్రస్మా నాయకులు వంగాల నిరంజన్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, కృష్ణ కాంత్, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరత్నం, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

జూలూరు నవీన్‌కు ఇంగ్లీష్ విభాగంలో డాక్టరేట్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఇంగ్లీష్ అధ్యాపకులుగా పనిచేస్తున్న. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండల్ పాతర్ల పహాడ్ గ్రామ నివాసి జూలూరు నవీన్ కు ఇంగ్లీష్ విభాగంలో ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. నవీన్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని డా. కొండ నాగేశ్వరరావు పర్యవేక్షణలో "ఎక్స్ ప్లోరింగ్ ద ఇంపాక్ట్ అఫ్ కల్చర్ స్పెసిఫిక్ కంటెంట్ ఇన్ ఇంగ్లీష్ టెక్స్ట్ బుక్ ఎట్ యూజీ లెవెల్" అనే అంశం పైన తన పరిశోధనలను పూర్తి చేశారు. నవీన్ కు డాక్టరెట్ రావడం అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

ఓబీసీ విభాగం క్రియాశీలకంగా పని చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపులో కాంగ్రెస్ ఓబీసీ విభాగం క్రియాశీలకంగా పని చేయాలని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం అధ్యక్షులు ఆకటి సైదులు గురువారం నల్గొండ పట్టణంలోని భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. అందరూ కష్టపడి పని చేస్తే కాంగ్రెస్ పార్టీదే విజయం అని అన్నారు. నల్గొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కన్వీనర్ గా ఆకటి సైదులు ఎన్నిక కావడం పట్ల ఈ సందర్భంగా గుమ్ముల మోహన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లెంల మహేష్ గౌడ్, పాలకూరి సైదులు గౌడ్, కొమ్మగోని వెంకన్న గౌడ్, రాయల వెంకన్న, గుండబోయిన రాంబాబు,దొండ జలంధర్, జినుకుల ప్రభాకర్, రావుల సైదులు,వి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

25 నుండి ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె

- కలెక్టర్, డీఎంహెచ్‌ఓలకు సమ్మె నోటీసులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఆశా వర్కర్లకు రూ.18000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని కోరుతూ సెప్టెంబర్ 25 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్టుగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అధ్యక్షురాలు డి. మహేశ్వరి, కార్యదర్శి, టి. వెంకటమ్మ తెలిపారు. సమ్మె నోటీసులను జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నల్లగొండ జిల్లా నాయకులు టి. పార్వతమ్మ, సైదమ్మ,లలిత, శారదా, జానకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కె.వి.రమణ చారి సంబంధిత సిబ్బందికి సూచించారు. గురువారంకమిషనర్ ఐటీ హబ్ వద్ద రోడ్డు పనులు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పాత సిటీ రోడ్డు పనులను సంబంధిత ఏజెన్సీ, టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను త్వరగా పూర్తి చేయాలని ఏజెన్సీకి సూచించారు. గణేష్ పండుగలోపు పనులు పూర్తి చేయాలని పాతబస్తీ రోడ్డు కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

కిషన్‌రెడ్డి అరెస్టుకు నిరసనగా రాస్తారోకో

నవతెలంగాణ- చండూరు

బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి అక్రమ అరెస్టుకి నిరసనగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో గురువారం రాస్తారోకో నిర్వహించారు. బి ఆర్ యస్ ప్రభుత్వం ఓటమి భయంతో బిజెపి నాయకులు ప్రజల పక్షాన పోరాటం చేయకుండా అక్రమ అరెస్టులు చేయించడం సిగ్గుచేటని విమర్శించారు. బిజెపి నాయకులు గంట పాటు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి, మండల పార్టీ అధ్యక్షులు కోరిమి ఓంకారం, జిల్లా పార్టీ నాయకులు కొత్తపాటి సతీష్, పార్టీ ప్రధాన కార్యదర్శులు పందుల సత్యం గౌడ్, ముదిగొండ ఆంజనేయులు, యువమోర్చ అధ్యక్షులు సోమ శంకర్, చిట్టిపోలు వెంకటేశం, బోడ వెంకటేశం, గంట నాగరాజు, ఇడికోజు నాగరాజు, మన్నెం ప్రవీణ్, మాదగోని స్వామి, కటకం నరేష్, వేముల పవన్, మంచుకొండ సాగర్, భూతరాజు వేణు, రాపోలు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు ట్రేవీస్ ఏర్పాటు

నవతెలంగాణ-పెద్దవూర.

మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ గోనె వివేకరావు తన సొంత గ్రామంలో పశువుల వైద్యానికి అనుకూలంగా ఉండే విధంగా తన సొంత ఖర్చు రూ.15000 లతో పశువులకు ట్రేవిస్ ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశం, నల్లగొండ పశుగణాభివృద్ధి సంస్థ ఈవో శ్రీనివాస్ రెడ్డి, వైద్యాధికారులు పి చంద్రబాబు, సాయి కార్తీక్, సర్పంచ్ నరాల కొండయ్య గోపాల మిత్రులు శ్రీనాథ్, గాలి లింగారెడ్డి పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

అంగన్వాడి ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే వారి సమస్యల పరిష్కారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. మండల కేంద్రంలో అంగన్వాడీలు నిర్వహించిన సమ్మెలో పాల్గొన్నారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు అంగన్వాడీ సిబ్బంది చేసే సమ్మెకు పూర్తిగా మద్దతుగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు చాపల శ్రీను, సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ ,సిఐటియు మునుగోడు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు,మునుగోడు ఏఐటియుసి మండల అధ్యక్షులు దుబ్బ వెంకన్న, మునుగోడుఏఐటియుసి మండల కార్యదర్శిశివయ్య, , భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులువీరయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులుఅన్నపూర్ణ,సత్తమ్మ,కేదారి,రమణమ్మ,డి రమణ, సిహెచ్ లక్ష్మి పారిజాత, రాధిక, ప్రమీల,రాజేశ్వరి, కలమ్మ, తారకమ్మ,నాగమణి,,రమణ,,,తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టర్: అంగన్వాడీ ఉద్యోగుల పర్మినెంట్ కనీస వేతనాలు గ్రాడ్యుటీ తదితర సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం అన్నారు. గురువారం అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె నాలుగో రోజు సీపీడీఓ కార్యాలయాన్ని ముట్టడి చేశారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ చట్టబద్ధంగా నోటీసులు ఇచ్చి సమ్మె చేస్తున్నా అంగన్వాడీ ఉద్యోగులను బెదిరింపులకు పాల్పడుతూ సమ్మె విచ్ఛిందం చేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. సెప్టెంబర్ 16న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు 20న జిల్లా కలెక్టరేట్ ముందు ముట్టడి చేస్తామని తెలిపారు. ఈ ముట్టడి



మునుగోడు

కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, నలివోజు సైదాచారి, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయలక్ష్మి, ప్రాజెక్టు నాయకులు రత్నమాల, ప్రకృతాంబ పాల్గొన్నారు.

సమ్మెకు బీజేపీ మద్దతు..

అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు బీజేపీ నాయకులు నాగం ఫౌండేషన్ చైర్మన్ నాగం వర్షిత్ రెడ్డి హాజరై మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ పోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గొంటానని హామీ ఇచ్చారు.

నకిరేకల్: అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించి వారికి ఉద్యోగభద్రత కల్పించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రాచకొండ వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గుడు గుంట్ల బుచ్చి రాములు, కొప్పుల అంజయ్య మండల కమిటీ సభ్యులు పొడిచేటి వీరయ్య, భీమనపల్లి సైదులు, పుట్ట జానయ్య తుమ్మల వెంకటయ్య పాల్గొన్నారు.

మిర్యాలగూడ: సమస్యలు పరిష్కారమైనంతవరకు పోరాటం చేస్తామని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు బొందు పార్వతి, అరుణ, నిర్మల, ప్రమీల, రాధాబాయి, జూలకంటి మల్లేశ్వరి, వజ్రమ్మ, విజయ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ: అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్, మరియు కర్నాటి సురేష్ లు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, అసెంబ్లీ కన్వీనర్ ఏ టీ కృష్ణ ,రాష్ట్ర నాయకులు కళ్యాణ్ నాయక్, పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాజుల మురళి , వసుకుల సుధాకర్ ,జల్దా భాస్కర్ ,సముద్రాల సహదేవ్, నా రోజు పద్మ బిక్షపతి నాయక్, సిద్దు ,పున్న వెంకటేష్, రాజు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్ పల్లి: నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలు ఇతర శాఖలతో ఉద్యోగుల సమ్మెలను ఆపలేరని ఇలాంటి ప్రభుత్వాలు చరిత్రలో మనుగడ లేకుండా పోయాయని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. అలాగే పోరాటాల ద్వారానే హక్కుల సాధన సాధ్యమవుతుందని శ్రమ దోపిడీ నుండి విముక్తి జరగాల్సిన



నల్లగొండ

అవసరం ఉందని ఐఎఫ్‌టీయూ బాధ్యురాలు ఎస్ఎల్ పద్మ పేర్కొన్నారు. సమ్మెకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. గురువారం నల్లగొండ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న, డాక్టర్ రమేష్, డా శ్రీనివాసరెడ్డి, డా ఆంజనేయులు, డా బిక్షమయ్య, రవీందర్ రెడ్డి, పండరయ్య జ్యోతి, కిరణ్,



నార్కట్‌పల్లి

స్వప్న, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

హాలియా: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టును ముట్టడించి గేట్లకు తాళాలు వేసి ప్రాజెక్టు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మన్నెమ్మ మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి హైద్రాబాద్ జిల్లా ఉపాధ్యక్షురాలు కారంపూడి ధనమ్మ, పొదిల వెంకన్న ఐసిడిఎస్ అనుముల ప్రాజెక్టు నాయకులు సుగుణమ్మ, యాదమ్మ, అచ్చమ్మ, ఫర్విన్ ,ఎల్లమ్మ, శారద, నీల, దేవి, ప్రేమలత ,వెంకటమ్మ, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్: అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతన అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల డిమాండ్ చేశారు. గురువారం అంగన్వాడి ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సందర్శించి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, సిఐటియు జిల్లా నాయకులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, సిహెచ్. లూర్దు మారయ్య, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిచేటి నాగమణి, ప్రతినిధులు సుభాషిని, జయమ్మ, చంద్రమ్మ, జ్యోతి, సైదమ్మ అన్నపూర్ణ, లలిత పాల్గొన్నారు.ఈ సమ్మెకు బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని సంఘీభావం తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

నవతెలంగాణ-సూర్యాపేట

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు.గురువారం స్థానిక విద్యానగర్ 45వ వార్డులో హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఆరు మొక్కలను పంపిణీ చేసిసి మాట్లాడారు.మంత్రి జగదీశ్‌రెడ్డి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు సయ్యద్ సలీం,వెంపటి రాము, రుద్రంగి సత్య నారాయణ, లోడె సతీష్, కోమటి చంద్రశేఖర్, సుప్రియ, ఆర్ పి పల్స విజయ, ఉపేంద్ర చారి, వసీమ్ హర్దార్ హరితహారం, కుక్కడపు సాలయ్య, సందీప్, కళ్యాణ్ పాల్గొన్నారు.



కమ్యూనిస్టులే నిజమైన సాయుధపోరాట వారసులు

నవతెలంగాణ-నాగారం

కమ్యూనిస్టులే నిజమైన తెలంగాణ సాయుధ పోరాటవారసులని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడియంకుమార్ అన్నారు.గురువారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం మాట్లాడుతూ నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాటం చేసి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులకు సొంతమన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు గుడిపూడి వెంకటేశ్వర్లు, కండె భిక్షం, మొల్కపురి మహేందర్, పాముకుంట్ల రాములు, బుర్ర ఎల్లాగౌడ్ పాల్గొన్నారు.





సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగుతాం

నవతెలంగాణ-తిరుమలగిరి

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని 4వేల మంది ప్రాణాలు అర్పించిన త్యాగ చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు పేర్కొన్నారు. సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా తిరుమలగిరి మండల కేంద్రంలో సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొని మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం, దోపిడీ విముక్తి కోసం నీ బాంచని కాల్ మొక్త దొర అన్న మట్టి మనుషుల చేత ఆయుధాలు పట్టించి జమిందారి జాగిర్దారి నిజాం ప్రభువుల దోపిడికి వ్యతిరేకంగా పేదలు దళితులు గిరిజనులు సబ్బండ వర్గాలు పోరాడి 10 లక్షల ఎకరాల భూమి పంచి 3000 గ్రామాలలో గ్రామ రాజ్యాల్ని ఏర్పాటుచేసిన చరిత్ర కమ్యూనిస్టులదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, కడెం లింగయ్య, మిట్టపల్లి లక్ష్మి, అబ్రహం, మరియు వనం సోమయ్య, దూపటి రాములు, పోతురాజు వెంకటయ్య, చిత్తలూరు సోమయ్య, బిక్షమాచారి, రాయల రాజకుమార్, కొమ్ము నాగార్జున పాల్గొన్నారు.



విద్యుద్ఘాతంతో బాలుడు మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి చెందిన హృదయ విదారక ఘటన మండల పరిధిలోని రామలక్ష్మి పురం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పాముల వెంకటనారాయణ కూలి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. అతని చిన్న కుమారుడు బిట్టు (01) ఉదయం ఆడుకుంటూ ఆట వస్తువు అనుకోని ఇంట్లో వేడి నీళ్ల కోసం పెట్టిన హీటర్ పట్టుకోవడంతో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. దీంతో రామలక్ష్మిపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

పసికందుని కోల్పోవడం బాధాకరం
ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి

పసికందును కోల్పోవడం బాధాకరం అని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు. మండలపరిధిలోని రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన పాముల వెంకటనారాయణను పరామర్శించారు.కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు అన్నెం వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ అన్నెం బుచ్చమ్మ వెంకట్‌రెడ్డి, మండలఉపాధ్యక్షులు అన్నెం పెద్దఅంజిరెడ్డి,అన్నెంపాపిరెడ్డి, రమేశ్, రామయ్య, లచ్చయ్య పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను విమర్శించారు.గురువారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన కార్మికుల సమ్మెలో భాగంగా గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సమ్మె విరమించాలని, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.నేటికీ నెల రోజులైనా వారి యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్, జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు షేక్ అస్సాన్‌మియా,వెంకటరెడ్డి, రత్నం, చంటి, రామకృష్ణ, నాగరాజు, సురభివెంకటేశ్వర్లు,ఎల్లమ్మ,సరిత, శ్రావణి, మరియమ్మ, సైదులు, పున్నయ్య, రంగారెడ్డి, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నేరేడుచర్ల



మండలంలోని కల్లూరు గ్రామంలో కామినేని హాస్పిటల్ వారిచే గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పల్లెపంగు నాగరాజు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కంటి పరీక్షలు.కంటి ఆపరేషన్లు. దీర్ఘకాలిక వ్యాధులైన షుగరు, బీపీ, కిడ్నీ సమస్యలు, మోకాళ్ల నొప్పులు మొదలగు పరీక్షలు నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్విండో చైర్మెన్ కొండేటి కర్నాకర్,ఎంపీటీసీ నందిపాటి నాగవేణి గురవయ్యపంచాయతీ కార్యదర్శి కె.పద్మ పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు.పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం,నియోజకవర్గపరిధిలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.మరోసారి ఎమ్మెల్యేగా శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంత గాని శ్రీనివాస్‌గౌడ్,మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు, హరిబాబు పాల్గొన్నారు.



సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులదే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులదేనని,బీజేపీ, బీఆర్ఎస్‌లకు సంబంధమే లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని చిల్పకుంట్లలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బత్తుల సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం సాగిన పోరాటం మూలంగానే ప్రజలకు దోపిడీ పీడనల నుండి విముక్తి కలిగిందన్నారు.నిజాంపాలనలో భూములన్నీ జాగీర్దార్లు, జమీందార్ల చేతుల్లో ఉండేవని,వారికి వ్యతిరేకంగా భూమి,భుక్తి,వెట్టిచాకిరీ విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాయుధ పోరాటం సాగించి లక్షలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేసిందన్నారు.సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధంలేని బీజేపీ వాస్తవ చరిత్రను వక్రీకరిస్తోందని విమర్శించారు.పుచ్చలపల్లి సుందరయ్య,రావి నారాయణ రెడ్డి,భీంరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి కమ్యూనిస్టుల యోధులు సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారన్నారు.సాయుధ పోరాటానికి సంబంధం లేని బీజేపీ ఆ పోరాటాన్ని హిందూ ముస్లిముల పోరాటంగా చిత్రీకరించడం దుర్మార్గమన్నారు.నాడు పల్లెల్లో దొరలు,జమీందార్లు చేస్తున్న ఆగడాలను ఎదిరించి పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టులేదన్నారు.నిజాం లొంగిపోయేలా పోరాడిన కమ్యూనిస్టుల త్యాగాలను గుర్తించకుండా బీజేపీ,కాంగ్రెస్,బీఆర్ఎస్ వంటి పార్టీలు తామేదో చేసినట్టు గొప్పలు చెప్పుకుంటున్నాయన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బలమైన ఉద్యమాలు నిర్మిస్తామన్నారు.అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి, బూర శ్రీనివాస్,దండా వెంకట్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు బొజ్జ శ్రీను, తొట్ల అచ్చయ్య, తొట్ల లింగయ్య, మండల నాయకులు కందాల కృష్ణారెడ్డి,గజ్జెల కృష్ణారెడ్డి, ఎర్ర ఉప్పల్‌రెడ్డి, శాఖా కార్యదర్శులు గజ్జెల శ్రీనివాసరెడ్డి,పోలేపాక నగేష్, పంతం వెంకన్న, బాణాల శివారెడ్డి, బాలకృష్ణ,బాణాల విజయ్‌రెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, సామ వెంకటరెడ్డి,అలిపురపు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



అంగన్‌వాడీ టీచర్లను బెదిరిస్తున్న ప్రాజెక్టు అధికారులు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకరేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో ఈ నెల 11 నుండి జరుగుతున్న సమ్మె లో పాల్గొంటున్న టీచర్లను ప్రాజెక్టు అధికారులు బెదిరించడం అన్యాయమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.జిల్లాలో శిశు సంక్షేమ అధికారి జ్యోతి పద్మ అంగన్‌వాడీ టీచర్లను సీడీపీఓల ద్వారా సూపర్‌వైజర్లను కేంద్రాలకు పంపి టీచర్లను సమ్మెలోకి వెళ్లనివ్వకుండా పోలీసులు మాదిరిగా అంగన్‌వాడీ సెంటర్లలో విజిటింగ్ పేరుతో బెదిరించడం భావ్యం కాదన్నారు.సమ్మె అనేది కార్మికుల పోరాట హక్కు అని, చట్టబద్ధంగా నోటీస్ ఇచ్చేస్తారని తెలిపారు.కానీ జిల్లాలో మాత్రం సమ్మె చేయడంలేదని అంగన్‌వాడీ టీచర్లతో పోటీ నోటీస్ తీసుకోవడం రాష్ట్రంలో ఎక్కడా లేదన్నారు. జిల్లాలో అధికారులు నిరంకుశత్వంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు.జిల్లాలో ప్రాజెక్టు పరిధిలో మీటింగులు పెట్టక మూడు సవంత్సరాలు అవుతుందని, పని భారం పెరుగుతుందని, సమస్యలు ఉంటే ఎవ్వరికి చెప్పలేని పరిస్థితి ఉందన్నారు.సెంటర్ నిర్వహణ ఖర్చు పెరిగిందని ,ప్రభుత్వ కార్యక్రమాల భారం పెరుగుతున్నదని,పిల్లలకు ఇచ్చే మెనూ వాస్తవానికి సరిపోవడం లేదన్నారు.సమాన పనికి సమాన వేతనం రూ.26 వేలివ్వాలని కోరారు.ప్రతిస్కూల్‌కు అదనపుబడ్జెట్ కేటాయించాలని కోరారు.సమ్మెను విచ్ఛిన్నం చేసే ప్రయత్నం మానుకోవాలని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు, చెరుకు యాకలక్ష్మి,అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ జిల్లా కన్వీనర్ బొలిశెట్టి భాస్కరమ్మ, శోభ,లలిత, మంగ,లక్ష్మి, జయమ్మ పాల్గొన్నారు.

మచ్చలేని నాయకుడు దామోదర్‌రెడ్డి

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న

నవతెలంగాణ-సూర్యాపేట

రాజకీయాల్లో మచ్చలేని నాయకుడు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. గురువారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన దామోదర్‌రెడ్డి 71 వ పుట్టినరోజు వేడుకలో ఆయన మాట్లాడారు.తన 50 ఏండ్ల రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా పేరొందిన నాయకులు ఆర్డీఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులుఅంజద్అలీ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, బైరు శైలేందర్,



సూర్యాపేట మండలం రాయినిగూడెంలో...

బాలుగౌడ్, కర్నాకర్‌రెడ్డి,ఆలేటి మాణిక్యం, అన్నమయ్య, జానయ్య, శేఖర్, వీరన్ననాయక్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించారు. గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కుమారుడు సర్వోత్తమ్‌రెడ్డి,మనవడితో కలిసి దామన్న కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మనవడు దామన్నకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపాడు.అనంతరం గాంధీభవన్‌లో ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి వచ్చిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు దామన్నకు పూలమాలలు, బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని చెప్పారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించనున్నదని తెలిపారు.ఈ మేరకు కార్యకర్తలు పార్టీని గెలిపించడానికి కసితో ఉన్నారని పేర్కొన్నారు.అదేవిధంగా కేంద్రంలో కూడా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.ప్రజలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని తెలిపారు. కార్యకర్తలు సైనికులు వలే కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రాయినిగూడెంలో ఘనంగా మాజీ మంత్రి ఆర్డీఆర్ జన్మదిన వేడుకలు

సూర్యాపేట రూరల్:టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు ,మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి71 వ జన్మదిన వేడుకలు గురువారం సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని11 వార్డు రాయినిగూడెం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు యలగబోయిన మధు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులతో కలిసి భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యలగబోయిన మధు మాట్లాడుతూ రాజకీయాల్లో మచ్చలేనితన 50 ఏండ్ల రాజకీయ జీవితంలో పేరొందని నాయకులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.ఆరు సార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసే తన యావదాస్తిని సైతం ప్రజల కల్పించిన గొప్ప నాయకుడు దామోదర్‌రెడ్డిని అన్నారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.వేడుకల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తంగెళ్ల రజనీకాంత్‌రెడ్డి, నంద్యాల భిక్షం రెడ్డి, జంగిలి సైదులు, ఎడ్ల ఉపేందర్, చందన బోయిన కిరణ్ ,సింగం నరేష్ ,సింగం మల్లేష్, దొడ్డి కిరణ్ ,చందనబోయిన క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా 11వ వార్డు పిల్లలమర్రి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల సందీప్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు హాజరై మాట్లాడుతూ.. కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చే గొప్ప నాయకుడు దామోదర్ రెడ్డి అని కొనియాడారు.ఆయన నిండు నూరేండ్లు సుఖ సంతోషాలతో ఉంటూ మరిన్ని సంవత్సరాలు ప్రజా సేవలో తరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండలి సంజయ్, బంగారు కృష్ణయ్య, బొజ్జ ఏసు, బంగారు సురేష్, కోట్ల నవీన్, సైదులు ,ఎడ్ల ఉపేందర్, నరేష్ ,మల్లేష్ ,ఉపేందర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





దళిత,బీసీబంధు పథకాల అన్యాయంపై నిరసన

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని ఈటూరు గ్రామంలో గురువారం ఇటీవల దళితబంధు, బీసీబంధు పథకాలన్ని బీఆర్ఎస్ నాయకులకే అందాయంటూ గ్రామస్తులు వీధులగుండా నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగాపలువురు గ్రామస్తులు మాట్లాడుతూ దళితబంధు, బీసీ బంధు విషయంలో ఎమ్మెల్యే చొరవ తీసుకుని సామాన్యులకు అందేలా చూడాలని కోరారు.అనంతరం దళితబంధు, బీసీ బందు దరఖాస్తులు చేసుకున్న వారికి కాకుండా గ్రామంలో విచారణ చేసి అర్హులైన నిరుపేదలకు మంజూరు చేయాలని ఎంపీడీఓ శోభారాణికి వినతిపత్ర అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగిభిక్షం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం

- కిడ్నీ వ్యాధి బాధితుడికి ఆర్థికసాయం అందజేత
- నిరుపేదలకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

అమావాస్య రోజు పేదలకు అన్నదానం చేయడం ఎంతో శ్రేష్ఠమైనదని వాసవీ, వాసవీ వనితా క్లబ్ అధ్యక్షులు కొత్తా లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత అన్నారు. గురువారం వాసవీ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణె అరుణకుమారి ప్రసాద్ దంపతులతో పాటు కీ.శే.చిత్తనూరు విష్ణుమూర్తి జ్ఞాపకార్థం ఆయన సతీమణి ధనమ్మ కుమారులు సత్యనారాయణ , రామకృష్ణ ఆర్థిక సహకారంతో స్థానిక ప్రధాన కూడలి వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన శిబిరాన్ని డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ రాచకొండ విజయలక్ష్మితో కలిసి ప్రారంభించారు.అన్నదానానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.అంతకుముందు స్థానిక పోస్టాఫీస్ వీధిలో పెద్దపంగు అచ్చయ్య కిడ్నీ వ్యాధితో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా కీర్తిశేషులు రాచకొండ పెద్ద లక్ష్మీ నారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రాచకొండ రామ్మోహన్‌రావు రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు.350మందికి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ప్రధాన కార్యదర్శి గజ్జల కోటేశ్వరరావు, కోశాధికారి పోలిశెట్టి అశోక్, సభ్యులు కందిబండ శ్రీనివాసరావు,ఊట్కూరు నటరాజ్, మాశెట్టి మోహన్, గరిణె వెంకన్న, వీరవల్లి కోటేశ్వరరావు, సింగిరికొండ లచ్చయ్య, మధు, గరిణె వాసు , పోతుగంటి సత్యనారాయణ, తడకమళ్ల పరమేశం, కందిబండ హరి తదితరులు పాల్గొన్నారు.





మోడల్ స్కూల్‌లో తనిఖీ

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని మోడల్‌స్కూల్‌ను గురువారం మఠంపల్లి గ్రామ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా విద్యార్థినులకు పెడుతున్న భోజనం, ఇతరవసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.అక్కడే భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చింతల రామకోటయ్య కోఆప్షన్ సభ్యులు వల్లపుదాసు, వల్లపుదాసు వీరస్వామి, కొండేటి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఇంటికో మనిషి.. ఊరికో బండి కదలాలి

- కల్లు గీత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఇంటికో మనిషి, ఊరికో బండి కదలి వచ్చి ఈ నెల 22న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే కల్లుగీత కార్మికుల మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు పిలుపునిచ్చారు.గురువారం మండలకేంద్రంలో ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. చెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది చనిపోవడం, ప్రమాదాలకు గురి కావడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, సేఫ్టీ మోకులు ఇవ్వాలని, సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు పంపిణీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు నోములవెంకన్న, అబ్బగానికాశయ్య, బోడసైదులు, నాయకులు కేశగాని లక్ష్మణ్ బాబు, చామకూరి లింగయ్య మామిడి వెంకన్న, సైదులు, మల్లయ్య, దుర్గయ్య, రామలింగం, వీరస్వామి, అయోధ్య, పాల్గొన్నారు.



నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి

- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిశోర్

నవతెలంగాణ-కోదాడరూరల్

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిశోర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు ఆ సంఘం ఆధ్వర్యంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని వినతిపత్రం అందజేసి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 2018 ఎన్నికల వాగ్దానంలో చెప్పినట్లుగా నిరుద్యోగ యువతకు ఎలక్షన్ల ముందే ఉద్యోగాల భర్తీ చేసి ఉపాధి కల్పించి తక్షణమే 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే తెలంగాణ ఉద్యమంలో 1126 మంది నిరుద్యోగ యువత ఆత్మ బలిదానాల ఫలితంగానే తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు. కానీ నేడు రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగ ఉపాధి నిరుద్యోగ భృతి ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది యువత డిగ్రీలు పేజీలు పూర్తిచేసుకుని ఎంప్లాయిమెంట్ ఆఫీసులలో రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రభుత్వ కొలువుల కోసం, ఉపాధికల్పనకోసం ఎదురుచూస్తున్నారన్నారు. ప్రభుత్వానికి ఎలక్షన్లలో మీద ఉన్న ఉత్సాహం నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించడంలో ఎందుకు లేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు జమ్మి ఎల్లయ్య, కాసాని రాంబాబు, వెంకట్,వినోద్,తదిరులు పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్‌లో ఘనంగా హిందీ దివస్

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని అనంతారం మోడల్ స్కూల్‌లో హిందీ దివస్‌ను గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేముల బాలరాజు మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్రం సాధించకపూర్వమే దేశంలో ప్రజలందర్నీ ఏకతాటిపై నడిపి ఐక్యంగా నిలిపి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జాతీయ ఉద్యమం నిర్మించుటలో హిందీ భాష చాలా ఉపయోగపడిందన్నారు.ఆరో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు హిందీ భాషా ప్రాముఖ్యతను వివరించే విధంగా రంగురంగుల చాట్‌లను, వివిధ చిత్రాలను, కవులు రాసిన కవితలను స్కూల్ గోడలపై ఏర్పాటు చేసి ప్రదర్శన పెట్టారు. హిందీ భాషా దినోత్సవానికి ఎ సంబంధించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రీసోర్స్‌పర్సన్స్‌గా మోడల్ స్కూల్ హిందీ ఉపాధ్యాయులు హసీనా,నుస్రత్ సుల్తానా వ్యవహరించి..హిందీ భాషా ప్రాముఖ్యతను, నేర్చుకోవాల్సిన అవశ్యకతనుగురించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

దళితబంధు ఇవ్వాలని ఎమ్మెల్యేకు అనాథపిల్లల అభ్యర్థన

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని ఈటూర్ గ్రామానికి చెందిన అనాథ అక్కాచెల్లెలు వంగూరి సంధ్య వంగూరి దివ్యలు తమకు దళితబంధు పథకం యూనిట్ మంజూరు కాకపోవడంతో స్థానిక శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్‌ను గురువారం హైదరాబాదులో ఆయన నివాసంలో కలిశారు.స్థానిక నాయకుల తప్పిదంతో అనాథలైన తమకు దళితబంధు మంజూరు కాలేదని, తమయందు దయ ఉంచి దళితబంధు యూనిట్‌ను మంజూరు చేయిం చాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వంగూరి దామోదర్, ఉపేందర్, సందీప్, లవకుమార్ పాల్గొన్నారు.



కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు ప్రభుత్వాసుపత్రిలోని శానిటేషన్ సిబ్బంది వేతనాలు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిరసన దీక్ష చేపట్టిన కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శానిటేషన్ కార్మికులు నాలుగు నెలల నుండి వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సకాలంలో కాంట్రాక్టర్ వేతనాలు దించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ కార్మికులు పాల్గొన్నారు.



చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు త్రిఫ్ట చేనేత భీమతోపాటు, కొత్తగా చేనేత మిత్ర పథకాన్ని అందించాలని కోరుతూ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా జౌలి శాఖ ఏడి. విద్యాసాగర్ రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు గట్టు .రాజు, ప్రధాన కార్యదర్శి మెరుగు. శ్రీధర్, చెన్న రాజేశ్, కోశాధికారి చింతకింది. గిరిప్రసాద్, ఎలగందుల.సిద్దులు ,కటకం.లక్ష్మణ్, వెగ్గల్దాస్. నాగరాజ్, భోగ. రాజయ్య, పెండం సతీష్, బేతి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

- బీజేపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం,పీడిత తాడిత ప్రజల హక్కుల కోసం, బక్క చిక్కిన పేదలతో బంధుకూలు పట్టించి పదిలక్షల ఎకరాల భూమిని భూమి లేని పేదలందరికీ పంచి, మూడు వేల గ్రామాలను విముక్తి చేసిన నాటి వీరతెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రను ప్రజలకు తెలియ జేయడానికి నిర్వహిస్తున్న సాయుధ పోరాట వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని, నాటి తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ బిజెపి చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఆ పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు. 4000 మంది ప్రాణాలు అర్పించి తెలంగాణ ప్రాంతాన్ని ఆనాడు జాగిర్దారునుండి, దొరల, భూస్వాముల నుండి, నిజాం రాజు నుండి విముక్తి చేసిన మహోజ్వలమైన చరిత్రను నేటి మతోన్మాద బీజేపీ హిందూ ప్రజలకు ముస్లిం రాజుకు మధ్య యుద్ధంగా చిత్రీకరిస్తూ వక్ర భాష్యాలు చెబుతున్నదని విమర్శించారు. కుల మతాలకతీతంగా యావత్ తెలంగాణ ప్రజలు పోరాడి లిఖించిన ఆ త్యాగాల చరిత్రకు బీజేపీ మతం రంగు పూయడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా బీజేపీ నాటి పోరాటంలో ఎలాంటి సంబంధం లేకున్నా తప్పుడు విషయాలను ప్రచారం చేయడం మానుకోవాలని లేకపోతే ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. సాయుధపోరాట వారోత్సవాల సందర్భంగా17వ తేదీన జిల్లాలోని పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామం నుండి



జిల్లా జాత ప్రారంభమై వెంకిర్యాల, బ్రాహ్మణపల్లి, నాగిరెడ్డిపల్లి, వలిగొండ, సుంకిశాల, పులిగిల్ల, ఆలేరు, కొలనుపాక గ్రామాలలో సభలు, సదస్సులు నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, అన్నంపట్ల కృష్ణ, ఎదునూరి మల్లేశం, కొండా అశోక్, మండల కమిటీ సభ్యులు రాసాల వెంకటేష్, సిలువేరు ఎల్లయ్య , అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి, మోట ఎల్లయ్య జిట్టా అంజిరెడ్డి, బస్వాపురం శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య, ముత్తిరెడ్డిగూడెం శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ, ముస్త్రానపల్లి శాఖ కార్యదర్శి కళ్యం లక్ష్మీనరసయ్య, బస్వాపురం గ్రామ నాయకులు ఉడత విష్ణు, మధ్యపురం బాల్ నర్సింహ్మ, మచ్చ భాస్కర్, దేవేందర్, సత్యనారాయణ పాల్గొన్నారు.



మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ - భువనగిరి

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా వద్ద సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగుణంగా 60 జీవో ప్రకారంగా మూడు కేటగిరి వేతనాలు చెల్లించాలని, వారాంతపు ,పండుగ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, శ్యామల, యాదమ్మ , నిర్మల, నర్సమ్మ, సుశీల, శంకర్, రాజలింగం పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- మట్టి వినాయకుడిని పూజిద్దాం
- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ -భువనగిరి రూరల్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన తన ఛాంబర్‌లో పర్యావరణ పరిరక్షణపై ప్రజలను అవగాహనపరిచే విధంగా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వలన జల వనరులు కాలుష్యానికి గురవుతు న్నాయన్నారు. అందుకే కృత్రిమ రంగులు రసాయనాలతో చేసిన విగ్రహాలను వాడకుండా మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలన్నారు. ఈ నెల 16వ తేదీన



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 2 వేల మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు, ఉమ్మడి నల్గొండ జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ సాజీనా, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, కలెక్టరేట్ సూపర్డెంట్ నాగేశ్వర చారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్ పాల్గొన్నారు.

బీసీ వెల్ఫేర్ స్టాండింగ్ కమిటీ సమావేశం

నవతెలంగాణ- ఆలేరు టౌన్

మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే , వెనుకబడిన తరగతుల సాంఘిక సంక్షేమ పాఠశాల ఆలేరు, రాజపేటలను యాదగిరిగుట్ట జెడ్పీటిసి, ఆరవ వెనకబడిన తరగతుల స్టాండింగ్ కమిటీ చైర్మెన్ తోటకూర. అనురాధ, యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ వెల్ఫేర్ కన్వీనర్. వెంకటేశ్వర్ రెడ్డి గురువారం సందర్శించారు. ఎం జె పి టి బిసి డబ్ల్యూ ఆర్ రాజపేట, చీకటి మామిడి పాఠశాల లు, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వెనుక భవనంలోకి ఇటీవల మారగా, సౌకర్యాలు, వసతులు, విద్యా వనరులు పలు అంశాలపై విద్యార్థులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయభేరి సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

హైదరాబాదులో జరిగే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17న జరిగే విజయభేరి సభను జయప్రదం చేయాలని యువజన కాంగ్రెస్ చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి కొత్త వెంకటేష్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండలం నుండి భారీ ఎత్తున యువకులు యువజనలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని కోరారు .

సాయిధ పోరాట వీరులకు నివాళులు

నవతెలంగాణ- రాజాపేట

బొందుగుల, కుర్రారం గ్రామాలలో తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట వీరులకు సీపీఐ ఆధ్వర్యంలో గురువారం సంఘం నారాయణరెడ్డి, పాశం రామ్ రెడ్డి, గోపాల్ రెడ్డిల విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కొల్లూరి రాజయ్య, మండల పార్టీ కార్యదర్శి చిగుళ్ల లింగం, స్వామిగొల్లూరి, రాములు, కొత్త చంద్రకళ, దోరగాల సత్తయ్య, మూల పోశయ్య, పుంజాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సుధీర్ రెడ్డి కోరారు. మండలంలోని నాగినేనిపల్లి గ్రామానికి చెందిన 74 మంది గొల్ల కురుమలకు 18 యూనిట్లు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కులవృత్తుల వారు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. గొర్రెల యూనిట్ పంపిణీ కృషి చేసిన ప్రభుత్వ వైపు గొంగడి సునీత మహేందర్ రెడ్డికి ప్రత్యక్ష ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీరప్ప, మండల పశు వైద్యాధికారి సునీత, కురువ సంఘం సొసైటీ అధ్యక్షులు మల్లేష్, అధ్యక్షులు సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారులపై కోమటిరెడ్డి ఫైర్

నవతెలంగాణ- వలిగొండ రూరల్

విద్యుత్ ప్రమాదంలో మృతిచెందిన బండ అంజయ్య జంగమ్మ ల కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నాగారంలో విద్యుత్ ప్రమాదంలో మృతిచెందిన అంజయ్య జంగమ్మ అంతిమ యాత్రలో ఆయన పాల్గొని మృతదేహాలపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి 1లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ వైర్లు తెగిపోయాయని అధికారులకు సమాచారం ఇచ్చిన వారు పట్టించుకోక నిర్లక్ష్యం చేశారన్నారు. నిర్లక్ష్యం చేసిన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. మృతుల కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా వెంటనే అందజేయాలని, విద్యావంతుడైన కుమారునికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, నిర్లక్ష్యం వహించిన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి,కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి పంజాల రామాంజనేయులు, పచ్చిమట్ల శివరాజ్ గౌడ్,తీగల కిష్టయ్య, బెలిదే నాగేశ్వర్ ,పాశం సత్తిరెడ్డి,బడుగు సత్యనారాయణ, కందాడి రామకృష్ణారెడ్డి,సామ రామ్ రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి,బద్దం సంజీవ రెడ్డి,పబ్బు శ్రీనివాస్, పలుసం సతీష్ గౌడ్, గుండు దానయ్య, పంజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్లపై వేధింపులు ఆపాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ- ఆలేరు టౌన్

అంగన్వాడీ ఉద్యోగులపై ప్రభుత్వ అధికారుల వేదింపులు అరికట్టాలని,కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. గురువారం ఆలేరు మండల కేంద్రంలోని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్వర్యంలో ఆలేరు ప్రాజెక్ట్ కార్యాలయం ముట్టడించారు. ప్రాజెక్ట్ వ్యాపితంగా తుర్కపల్లి ,యాదగిరిగుట్ట, రాజపేట,ఆలేరు మండలాల నుంచి పెద్ద ఎత్తున అంగన్వాడీ టీచర్స్ ,హెల్పర్స్ తరలి వచ్చి సీడీపీఓ కార్యాలయం ముట్టడిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ జిల్లా



ఆలేరుటౌన్

సభ్యులు మోరిగాడి రమేష్ , జూకంటి. పౌల్, ఎఫ్ టి యు, జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేశం,ప్రజా సంఘాల నాయకులు

కార్యదర్శి సిహెచ్ రామకుమారి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు, గాడి శ్రీనివాసు నాయకులు గొంగిడి సునీత, సునంద, సాయి రుక్మిణి, శ్యామల, భాగ్య, వసంత, జంగమ్మ రుక్మిణి, శోభా, శాయదా, కవిత, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, రాధిక , రయానా, ప్రమీల, కరుణ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం:అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి డిమాండ్ చేశారు.గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలన్నారు.పెన్షన్స్ సౌకర్యం,ఉద్యోగ భద్రత

అనంతరం ఆమె మాట్లాడుతూ గత 45 సం.రాలుగా సేవలందిస్తున్న అంగన్వాడీలకు కనీస వేతనం ఇరవ ఆరువేల రూపాయలు ఇవ్వాలన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు స్పందించకుంటే సమ్మె చేయటం ఉద్యోగుల, కార్మికుల రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామిక హక్కు అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. రామన్నపేట అంగన్ వాడీ సమ్మెకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హక్కుల సాధన కోసం ఉద్యమిస్తున్న అంగన్ వాడీ లు సమ్మెలో పాల్గొనకుండా ప్రభుత్వ యంత్రాంగం నిర్బంధాలకు గురి చేయడం సరైందికాదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు, జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, అంగన్ వాడీ టీచర్స్ యూనియన్



భువనగిరి



సంస్థాన్‌నారాయణపురం



రామన్నపేట



చౌటుప్పల్‌రూరల్

అధ్యక్షురాలు బూరుగు స్వప్నలు తో కలసి ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ ఊగ్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని,పర్మినెంట్ చేయాలని,గత సంవత్సరం క్రితం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కారమయ్యేవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. భవిష్యత్‌లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ ముట్టడి కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు , నాయకురాలు పద్మ రమ, లక్ష్మీ, మంజుల ,ఉమా, సునీత, శ్యామల, జ్యోతి, రజిని ,భూలక్ష్మి, పద్మ ,శోభ భాగ్యలక్ష్మి, కళ్యాణి, కిష్టమ్మ విజయలక్ష్మి తదితరులు పాల్గొనగా ఈ కార్యక్రమానికి మద్దతుగా అవాజ్ జిల్లా అధ్యక్షులు ఎం ఏ, ఎక్బాల్, సీఐటీయూ జిల్లా కమిటీ

గనగని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ప్రభుత్వాన్ని దిగ్బంధం చేస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు హెచ్చరించారు. గురువారంసీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న సమ్మెలోభాగంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసు ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ ,పీఎఫ్, భీమా సౌకర్యాలు , గ్రాడ్యూటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా

కల్పించాలన్నారు.ప్రమాద బీమా కింద రూ.5 లక్షలు టీచర్ కు లక్ష ,ఆయాకు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కొంగరి మారయ్య,రాచకొండ కృష్ణయ్య,నెల్లికంట జంగయ్య,అంగన్వాడీ వర్కర్లు ఏ నిరూప,వనజ, సావిత్రి,సరోజ,విజయలక్ష్మి,పావని, వసంత,జ్యోతి, లక్ష్మి,అరుణ, సత్తమ్మ,మాధవి,మంజుల, రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : గ్రామాల్లో పేదల పిల్లలకు సేవలు చేస్తున్న అంగన్ వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించాలని అంగన్ వాడీ టీచర్స్ యూనియన్ (సిఐటీయు) జిల్లా అధ్యక్షురాలు స్వప్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న అంగన్ వాడీ ఉద్యోగుల సమ్మె శిభిరాన్ని ఆమె దర్శించారు.

మండల అధ్యక్షురాలు గురుక లళిత, మండల కార్యదర్శి బాదె మంజుల, భద్రునిస, సమత, వసంత, కౌసల్య, జ్యోతి, పుష్ప, నాగమణి, సంధ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్ : స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట అంగన్వాడీ ఉద్యోగులు,హెల్పర్స్‌అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ పాషా మాట్లాడారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని అ,ఈఎస్ఐ,పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని పాషా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్,బత్తుల దాసు, సఫియా బేగం,గుర్రం వ దమ్మ, జ య ం ప్ర ద , ఉ వ రా రా ణి , ష రీ్ఫద్ బేగం,సునీత,సుజాత,ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలి

- సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు మద్దతు తెలిపిన బీర్ల

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

తెలంగాణలో కాంట్రాక్ట్ ఉద్యోగుల వేస్తున్న రద్దు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల పరిష్కరించాలని కాం గ్రెస్ ఆలే ర ు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న దీక్షలకు మద్దతు తెలిపి, మాట్లాడారు.



సమగ్ర శిక్ష ఉద్యోగులు 16 ఏండ్లుగా విద్యా శాఖలో క్రియాశీలకంగా పనిచేస్తున్నా ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఈ నిర్లక్ష్య ధోరణి సరైనది కాదన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం యాదాద్రి జిల్లా జేఏసీ అధ్యక్షులు మంగ పాండరి ప్రధాన కార్యదర్శి దొమ్మాట భాస్కర్, కమిటీ నాయకులు శ్రావణ్,రవి స్వామి, నాగార్జున, తిరుపతి, యాదగిరి, మోహనా చారి, శ్రీనివాస్, వెంకటేష్, బిక్షపతి, మహేష్, శివరంజని, కవిత, చైతన్య, సునీత, స్వప్న, రేణుక, కిరణ్, భవాని, సంజీవ పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి మండలం వీరావెల్లి గ్రామంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత నిధుల నుండి దాదాపు 50 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఫంక్షన్ హాల్ నిర్మాణం కు తన సొంత నిధుల నుండి 5 లక్ష లు ఇస్తా అని హామీ ఇచ్చారు. సీసీ రోడ్లు కు 10లక్ష లు ఎంపీ నిధుల నుండి ఇస్తా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంజల రామాంజనేయులు గౌడ్, పచ్చిమట్ల శివ రాజ్ గౌడ్, జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ్ రెడ్డి, పొత్నాక్ ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎలమినేటి కృష్ణ రెడ్డి, చిక్కుల వెంకటేష్, పోతాంశెట్టి వెంకటేష్, బర్రె జహంగీర్, నానం కృష్ణ , ఎం ఎల్ ఎస్ రెడ్డి, బర్రె నరేష్, వల్లం దాసు ఆదినారాయణ లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయభేరి సభకు తరలిరావాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 17న తుక్కుగూడలో నిర్వహించ తలపెట్టిన కాంగ్రెస్ విజయభేరి సభకు ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని కాంగ్రెస్‌పార్టీ చౌటుప్పల్ బ్లాక్, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో చౌటుప్పల్ మండలం, మున్సిపాలిటీలోని 27 వార్డుల అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూతు స్థాయిలో కాంగ్రెస్‌పార్టీని పటిష్టం చేయాలని కోరారు. 27 వార్డుల్లో బూతు స్థాయి నుండి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శులు బత్తుల శ్రీహరి, కేతరాజు అచ్చయ్య మున్సిపల్ ప్రధానకార్యదర్శి పందుల రాజేశ్, నాయకులు ఎమ్.ఎ.ఖయ్యుమ్, పల్చం శ్రీను, ఇసుబ్, అబ్బాసిబేగం, పెద్దగోని రమేశ్‌గౌడ్, రాచకొండ భార్గవ్, దొనకొండ కృష్ణ, పాశం శ్రీను, నందగిరి యాదయ్య, దేశగోని మల్లేశం, ఊదరి సురేశ్, చీకూరి యాదయ్య, వసీమ్, మురళి, సుర్కంటి వెంకట్‌రెడ్డి, బొమ్మకంటి ప్రవీణ్, కొసనం భాస్కర్‌రెడ్డి, ఊదరి యాదయ్య నరేశ్, చింతల మహేందర్ పాల్గొన్నారు.

27న వినాయక నిమజ్జన శోభాయాత్ర చేపట్టాలి

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు



నవతెలంగాణ-చౌటుప్పల్

వినాయక నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమాన్ని ఈ నెల 27న ఒకే రోజు చేపట్టాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు పిలుపునిచ్చారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 18 నుండి 27 వరకు నిర్వహించి, శోభాయాత్ర ఈ నెల 27న నిర్వహించడానికి మున్సిపల్ ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని జరుపుకోవాలని సూచించారు. ఒకే రోజు శోభాయాత్ర నిర్వహించడం ద్వారా పట్టణకేంద్రంలో ఆధ్యాత్మిక శోభాయాత్ర నెలకొంటుందన్నారు. కార్యక్రమానికి వ్యాపార, అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.

నరసింహ ఆశయాలను కొనసాగిస్తాం

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

రొమ్ముల నరసింహ ఆశయాలు కొనసాగిస్తామని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసచారి అన్నారు.మండలంలోని కొత్తగూడెం గ్రామానికి సిపిఐ(ఎం)పార్టీ సభ్యులు రొమ్ముల నరసింహ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం నరసింహమృతదేహాన్ని వారు సందర్శించి నివాళులర్పించి మాట్లాడారు. నరసింహ మాజీ సర్పంచ్ దోనూరు రత్నారెడ్డికి సహచరునిగా ఉంటూ ఈ ప్రాంతంలో వ్యవసాయ,తాపీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు.కొత్తగూడెంలో నిర్వహించిన భూ పోరాటం,ఇండ్ల స్థలాల పోరాటం లో ముందుండి కార్మికులు,పేదలు, రైతుల కోసం అనేక ఉద్యమాలు చేశారన్నారు.ప్రభుత్వాలు ఎన్ని అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన ఎర్రజెండాను వీడలేదన్నారు.ఆయన అకాల మృతి పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. నరసింహ కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దోనూరు బుచ్చిరెడ్డి,దొంతగాని పెద్దులు,చింతకాయల నరసింహ,రాచకొండ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ చెరుకుపల్లి నరసింహ,పిట్ట రాములు,పంకర్ల యాదయ్య,కద్దాల భిక్షం, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.



గొర్రెల పంపిణీలో అక్రమాలను అరికట్టాలి

నవతెలంగాణ- వలిగొండ రూరల్

రెండో విడత గొర్రెల పంపకంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బుగ్గ చంద్రమౌళి డిమాండ్ చేశారు. గురువారం పులిగిల్ల గ్రామంలో జరిగిన గొర్ల పెంపకం దారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో 30 వేల రూపాయలను డిడి కట్టించుకుని 21 గొర్రెలను ఇచ్చి నేడు 45 వేల రూపాయలను డిడి కట్టించుకోవడం కేవలం 18 గొర్రెలు మాత్రమే ఇవ్వడం ఏమిటని దీంట్లో అక్రమాలు జరుగుతున్నాయని వెంటనే దీనిపై సమగ్రమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్ల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు బుగ్గ బీరప్ప, బుగ్గ మనోజ్, నరసింహ, బుగ్గ పాండు, బాల నరసింహ పాల్గొన్నారు.



అక్రమంగా దాడి

నవతెలంగాణ-మద్దిరాల



అక్రమాలు బయట పెడతానని అనుమానంతో వల్లపు అవిలయ్య బుధవారం తనపై అక్రమంగా దాడి చేశాడని కసనబోయిన లింగయ్య ఆరోపించారు.గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అవిలయ్య నేను మంచి స్నేహితులుగా వుండేవారమన్నారు. ఈమధ్యకాలంలో దూరంగా ఉంటున్నామని,దానిని జీర్ణించుకోలేక తాను చేసిన తప్పులు ఎక్కడ బయట పడతాయని అనుమానంతో బుధవారం ఉదయం తాను ట్రాక్టర్‌పై వెళుతుంటే ట్రాక్టర్ ను అడ్డగించి దాడి చేశాడని ఆరోపించారు.వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపారు.

అంగన్‌వాడీల సమ్మెకు సీఐటీయూ సంఘీబావం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

అంగన్వాడీ కార్యకర్తలు తమ సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు తెలిపారు.గురువారం ఆత్మకూరుఎస్ మండల కమిటీ సమావేశం మహాలక్ష్మి ఫంక్షన్‌హాల్ నెమ్మికల్‌లో మండల వీరయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న,హమాలీ నాయకులు విజయారెడ్డి,పిడుగు శ్రీను,గ్రామ పంచాయితీ కార్మికుల నాయకులు బిక్షం,ఎరుకుల బిక్షం,మారపాక ముత్తయ్య, జైల్ సింగ్,రెని కుంట్లయల్లయ్య,శేషయ్య,గోపగాని వెంకన్న,లక్ష్మమ్మ,మడత శ్రీను, సోమయ్య ,యాదగిరి, నరసింహ చారి, నవీన్ కుమార్ ,నాగరాజు పాల్గొన్నారు.

ఆలేరులో ప్రబలుతున్న విషజ్వరాలు



- జ్వరం పీడితులకు బెడ్లు దొరకని పరిస్థితి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం పలు వార్డులలో సాయగూడెం, బహదూర్ పేట , మండలంలోని,పరిసర గ్రామాల తో పాటు యాదగిరిగుట్ట మండలం కాచారం, చిన్న కందుకూరు ,పెద్ద. కందుకూరు, కంటమ్ గూడెం, ధర్మారెడ్డి గూడెంగ్రామాల్లో విషజ్వరాలు ప్రబలుతున్నాయి. చలి జ్వరం, జలుబుతో జ్వరం, ఒళ్ళు నొప్పులతో జ్వరంతో ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి జ్వర పీడితులు క్యూ కాడుతున్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు వైద్యం చేస్తుండగా, తర్వాత నుండి మధ్య రాత్రి వరకు సైతం ఎమర్జెన్సీ వార్డులలో వైద్యం కోసం వస్తున్నారు. , చలితో జ్వరంతో అధికంగా పేషెంట్లు వస్తున్నారు. రోజుకు దాదాపు 50 నుండి 100 మంది వరకు ఇదే పరిస్థితి. ఓపీలోనే ఇదే పరిస్థితి ఉంటే,ఎమర్జెన్సీలో మరో 50 నుండి 100 మంది వరకు చేరుతున్నారు. మండలంలోని పలు గ్రామాలలో జ్వరంతో బాధపడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఆలేరు, ఆలేరు పరిధిలోని సోమరాజు బావి వద్ద, సాయి గూడెం, కొలనుపాక, మదనపల్లి , గుండ్లగూడెం, బహదూర్ పేట, మంతాపురి, షారాజు పేట , శివ లాల్ తండా, కంది గడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో అధికంగా వస్తున్నట్లు ఆసుపత్రి రికార్డుల ప్రకారం తెలుస్తుంది. యాదగిరిగుట్ట మండలం బాహుపేట, కాచారం, ధర్మారెడ్డి గూడెం, పెద్ద, కందుకూరు చిన్న కందుకూరు, జ్వర పీడితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. వేలాపాల లేకుండా పేషెంట్లు వస్తుండడంతో బెడ్లు దొరకని పరిస్థితి నెలకొంది. ఇటీవల కురిసిన వర్షాల అనంతరం, వర్షాలకు వాతావరణంలో వచ్చిన మార్పులతో పాటు, దోమలు అధికంగా పెరగడంతో పాటు, పరిసరాల పరిశుభ్రత లోపించడం కారణంగా జ్వరాలు వస్తున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి అని డాక్టర్ నిఖిల చెబుతున్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలి



- మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి
- కొనసాగుతున్న సాయుధ పోరాట వారోత్సవాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల వారసత్వమని బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు ఏం సంబంధం అని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని గూడూరు గ్రామంలో అమరవీరుల కుటుంబాలకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్రను వక్రీకరించి దానికి మతోన్మాదాన్ని అంటగట్టి దేశద్రోహులను దేశభక్తులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి కుట్రలను నేటి లౌకిక తత్వవాదులు ఎప్పటికప్పుడు ఖండిస్తూ ప్రజలను చైతన్య వంతులను చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సీతారాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమడాల పరశురాములు, మాజీ ఎంపీటీసీ కృష్ణ సిపిఎం మండల నాయకులు పిల్లుట్ల సైదులు, బొగ్గారపు శ్రీనివాస్, సిపిఎం సీనియర్ నాయకులు వెంకయ్య, శాఖ కార్యదర్శులు గోపి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

భూమికోసం భుక్తి తెలంగాణ విముక్తి కోసం దున్నేవాన్కే దేభూమి నినాదంతో సాగిన తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం చరిత్రలో చెరగని ముద్ర అని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటే సత్యం అన్నారు. గురువారం మండలంలోని యాదగిరి పల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉత్సవాలు సిపిఐ ఆధ్వర్యంలో కామ్రేడ్ దేవరకొండ రాములు స్థూపం దగ్గర నిర్వహించబడ్డాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లిబంటు వెంకటేశ్వర్లు మండల పార్టీ కార్యదర్శులు ఎండి సైదు లింగా నాయక్ జిల్లా యాదయ్య రైతు సంఘం నాయకుడు కనకయ్య దుర్గమ్మ పద్మ షమీ కోటయ్య చంద్రమౌళి, గోగుల యాదగిరి, గువ్వల వెంకటయ్య, చింతమల్ల రాములు, గువ్వల మట్టయ్య, మరి తిరుపతయ్య, వలపట్ల వెంకన్న, భద్రమ్మ, వజ్రమ్మ గోపమ్మ, నరసమ్మ, నర్మదా, సైదమ్మ, పద్మ, మల్లేశ్వరి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి పిలుపునిచ్చి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి దండు నాగరాజు మండల కమిటీ సభ్యులు దండు రవి ప్రజా నాట్య మండల జిల్లా ఉపాధ్యక్షులు దండు శంకర్ మాడగొని సైదులు బుల్లెద్దు సైదులు శంకరయ్య బొడ్డుపల్లి శంకరయ్య దండు శ్రీను శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి: తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం)జిల్లా నాయకులు శ్రీనివాస్ ,రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రాంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రేముడాల బిక్షం, సిఐటియు మండల కన్వీనర్ కోడి రెక్క వెంకన్న, పార్టీ మండల నాయకులు చల్లబట్ల ప్రణీత్ రెడ్డి, పుట్టల సైదులు, సాయి రెడ్డి, శ్రీను, శంకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు

- అర్హులైన పేదలకు ఇవ్వరా?
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని 21,22వ తేదీలలో తహసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళిత బంధు, బీసీబంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి,డబుల్ బెడ్ రూమ్ పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడం సరైన పద్దతి కాదని, అధికార పార్టీ నేతలు తప్పుడు ఆలోచనను మానుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు మొత్తంబీఆర్ఎస్ కార్యకర్తలకు వర్తింపజేసే విధానాన్ని మార్చుకొని అర్హులైన పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు వస్తే గ్రామంలోని అన్ని పార్టీల పెద్దలందరూ కూర్చొని అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేసేవారన్నారు.కానీ నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒంటెద్దు పోకడతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పార్టీలో ఆర్థికంగా స్థిరపడినవారికే సంక్షేమ పథకాలు ఇస్తున్నారని,నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.పార్టీలో చేరిన వారికి మాత్రమే సంక్షేమ పథకాలను అమలు చేస్తామనడంలో అర్థం లేదన్నారు. అందుకే బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై దళితులు, బీసీలు, మైనార్టీలు, పేదలు, అందర్ని కలుపుకొని ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అర్హులైన పేదలకు దక్కాల్సిన సంక్షేమ పథకాలను దొడ్డి దారిన బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చే హక్కు ఎవరు కల్పించారని ప్రశ్నించారు.అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 21, 22వ తేదీలలో జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని తహసీల్దార్ కార్యాలయాల ముందు నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పేదలకు సంక్షేమ పథకాలు వర్తింప చేయకపోతే 2023 డిసెంబర్‌లో జరిగే ఎన్నికల్లో తగిన మూల్యాన్ని బీఆర్ఎస్ చెల్లించకతప్పదని హెచ్చరించారు.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాదివెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, నగరపు పాండు, కోటగోపి తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజిద్దాం..పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



'మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ రాబోయే వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో మట్టి విగ్రహాల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కలెక్టర్ వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్‌లతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.మట్టి గణపతి కోసం ప్రతీ ఒక్కరూ గట్టి సంకల్పం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ నాగభూషణం, చివ్వెంల జెడ్పీటీసీ సంజీవ నాయక్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, సునీల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

1969 తొలి తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలి

- సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 1969 తొలి తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ కోరారు. గురువారం స్థానిక కిరాణా ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన1969 తెలంగాణ ఉద్యమకారుల జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1969 లో అమరులైన త్యాగధనుల జీవితాలతోనే ప్రత్యేక రాష్ట్రం సిద్ధించి నేడు బంగారు తెలంగాణ సాకారమైందన్నారు.నాడు ఉద్యమంలో పనిచేసిన తమ కుటుంబాలు ఆగమయాయన్నారు.తగిన న్యాయం చేసి ఆదుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.1969 తెలంగాణ ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా ప్రకటించడంతో పాటు వారికి పెన్షన్, ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలన్నారు.ఈ విషయమై ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు.ఆందోళనలు, నిరసనలతో కాకుండా శాంతియుతంగానే ప్రభుత్వానికి తాము విన్నవిస్తున్నామన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలన్నారు.అంతకుముందు ఇటీవల మృతి చెందిన 1969 ఉద్యమకారులు నీలకంఠ చలమంద, శారదాంబలకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి సీతారాంరెడ్డి, హమీద్‌ఖాన్, శివాజీరెడ్డి, సత్యనారాయణ, చిత్రం భద్రమ్మ, బంధు రుద్రమ్మ,భిక్షంరెడ్డి,దయానంద్, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందించిన మంత్రి దయాకర్‌రావు

- హైదరాబాద్‌లో మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న పానుగోడు గ్రామసర్పంచ్

నవతెలంగాణ-గరిడేపల్లి



మండలపరిధిలోని పానుగోడు గ్రామపంచాయతీకి గురువారం రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుసర్పంచ్ జోగు సరోజని పిచ్చిరెడ్డికి ఆ రాష్ట్రస్థాయిలో పొందిన అవార్డును గురువారం అందజేశారు.అవార్డు పొందేవిధంగా గ్రామపంచాయతీని తీర్చిదిద్దిన సర్పంచులను, సంబంధిత మండల అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా సర్పంచ్ జోగు సరోజని పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఎంతో కష్టపడి గ్రామపంచాయతీలో లక్ష్యాలను సాధించగలిగామన్నారు. చేసిన కష్టానికి ప్రతిఫలంగా ఈఅవార్డు దక్కడం పట్ల సంతృప్తిగా ఉందన్నారు. అవార్డు రావడంకోసం పడిన కష్టంలో పాలుపంచుకున్న మండల అధికారులు, సహకరించిన గ్రామప్రజలకు ప్రతి అభివృద్ధి విషయంలో మా వెనుక ఉండి ప్రోత్సాహాన్ని అందించిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి, కలెక్టర్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సూర్యాపేట డీఆర్‌డీఏ పీడీ సుందరికిరణ్‌కుమార్, ఎంపీడీఓ వనజ, ఏపీఓ సురేష్, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శితో పాటు పలువురు జిల్లా, మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఫైలేరియాను నివారించొచ్చు

- జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ సాహితి

నవతెలంగాణ-తుంగతుర్తి



పరిశుభ్రతతోనే ఫైలేరియా వ్యాధి దూరం చేయవచ్చునని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సాహితీ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఫైలేరియాతో బోదకాళ్ళ వాపు పెరగకుండా ఇన్ఫెక్షన్స్ సోకకుండా మార్బిడిటీ మేనేజ్మెంట్ కోసం వ్యాధిగ్రస్తులకు రాష్ట్ర ప్రభుత్వం బకెట్,టవల్, టబ్బు,స్టూల్,మగ్గు, సబ్బు ఆయింట్మెంట్ ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఫైలేరియా వ్యాధి క్యూలెక్స్ దోమ వల్ల వస్తుందని తెలిపారు.పరిసరాలను పరిశుభ్రంగా దోమలు పెరగకుండా చూసుకోవాలని ప్రభుత్వం అందించే సహాయక చర్యలను సంబంధిత ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల ద్వారా తెలుసుకోవాలని సూచించారు.మండలపరిధిలోని 531 మంది వ్యాధిగ్రస్తులకు మార్బిడిటీ మేనేజ్‌మెంట్ సామగ్రి అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ భూక్యానాగునాయక్, డాక్టర్ ఝాన్సీ, ఇన్‌చార్జి ఏఎంఓ ఎండి.షాబుద్దీన్, హెచ్ఈఓలు నర్సయ్య,సముద్రాల సూరి, హెల్త్ అసిస్టెంట్లు భారతి,శైలజ,గాజుల సోమయ్య,యాదగిరి, నర్సింహాచారి, నవీన్‌కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజన్‌తో 7గురు విద్యార్థినులకు అస్వస్థత

-ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స

నవతెలంగాణ- మిర్యాలగూడ



గిరిజన బాలికల సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ అయి ఏడుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటన గురువారం మిర్యాలగూడలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని ఖమ్మం రోడ్ లో ఉన్న గిరిజన బాలికల సంక్షేమ హాస్టల్లో 9, 10 తరగతులు చదివే ఏడుగురు విద్యార్థినులు వడిత్య అనూష, చిట్టి, సంధ్య తో పాటు మరో 4 గురు విద్యార్థినిలు కడుపు నొప్పితో అస్వస్థతకు గురయ్యారు. ప్రయివేటు ఆసుపత్రులు చికిత్స అందించారు. తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్న అనూష ప్రస్తుతం ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. ఈ విషయం గురువారం ఉదయం జరిగినప్పటికీ విషయం బయటకు రాకుండా హాస్టల్ వార్డెన్ గోప్యంగా ఉంచారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలో సాయిబాబా దేవాలయం గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి గాదరబోయిన సురేష్, రామచంద్రగౌడ్, కృష్ణమాచారి, గణేష్, అయిత శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ గ్రామపంచాయతీగా వట్టిపల్లి

నవతెలంగాణ-మర్రిగూడ



హైదరాబాదులోని టీఎస్ఐఆర్డిలో గురువారం నిర్వహించిన రాష్ట్రస్థాయి స్వచ్ఛ్ సర్వేక్షన్ గ్రామీణ్-2023 అవార్డు కార్యక్రమంలో మర్రిగూడ మండలంలోని వట్టిపల్లి గ్రామపంచాయతీ రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైంది. దీంతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా సర్పంచ్ కల్లు స్వాతి నవీన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అక్షిత అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా సీఈఓ ప్రేమకరణ్ రెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి, డిఆర్డిఓ కలిందిని, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ శంకర్ బాబు, ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు, మొయినుద్దీన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

గిరిజన సంఘం జాతీయ మహాసభలకు బాలునాయక్ ఎంపిక

నవతెలంగాణ-మఠంపల్లి



ఆదివాసీ అధికార్ రాష్ట్ర మంచ్ (ఏఏఆర్ఎం) జాతీయ 4వ మహాసభలకు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ బాలునాయక్ ప్రతినిధిగా ఎంపికయ్యారు. ఈసందర్భంగా గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈనెల 19 నుంచి21వరకు తమిళనాడు రాష్ట్రంలో నమ్మకల్ జిల్లాకేంద్రంలో సభలు జరగనున్నాయన్నారు. జిల్లాలోని గిరిజన ప్రజా సమస్యలు, గిరిజన హాస్టల్ విద్యార్థుల సమస్యలు, పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని,జిల్లాలో ఐటీడీఏ, ఏర్పాటు చేయాలని, గిరిజన నిరంతరం సమస్యల మీద పోరాటం చేస్తున్నామన్నారు. మహాసభల్లో గిరిజన సమస్యలపై పోరాటాల నిర్ణయాలు చేయడం జరుగుతుందన్నారు.

ఓటు వజ్రాయుధం లాంటిది

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఓటు వజ్రాయుధమని, రాజ్యాంగంలో కల్పించిన ప్రతి హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన స్వీప్ కార్యక్రమంలో భాగంగా సమాచార శాఖ ఆధ్వర్యంలో ఓటు హక్కు ఆవశ్యకతపై నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జ్ఞానకిరణాలను అందాలంటే రాజ్యాంగం తప్పక చదవాలన్నారు. యువత వ్యక్తిత్వ వికాసంలో ఎంతో మార్పు చెందుతుందని తెలిపారు. ప్రజాస్వామ్య భవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. 18ఏండ్లు నిండిన యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ ఓటు అత్యంత ప్రధానమైనదన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను తప్పక వినియోగించుకోవాలని, ఎక్కువగా స్వీప్ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఓటు ఆవశ్యకతపై నిర్వహించిన పాటలు, కవిత్వం,వ్యాసరచన, ఉపన్యాసం పోటీలలో పాటలలో మొదట బహుమతి పొందిన ఎస్.సంధ్యారాణి,ద్వితీయ బహుమతి రేణుక, అలాగే తృతీయ బహుమతి ఉదయశ్రీలకు అలాగే కవిత్వం పోటీలో మొదటి బహుమతి కె.ప్రియా, ద్వితీయ బహుమతి యస్. సంధ్యారాణి, తృతీయ బహుమతి సి.హెచ్. శివానిలకు అదేవిదంగా వ్యాసరచనలో మొదటి బహుమతి తేజేస్విని ద్వితీయ బహుమతి కె.నాగలక్ష్మి అందుకున్నారన్నారు. తదుపరి ప్రశంసాపత్రాలు అందచేసి ఎక్కువ సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో భవిత కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి దాదాపు 100 మందికి పైగా విద్యార్థులు,డీపీఆర్ఓ రమేశ్‌కుమార్, డీటీడీఓ శంకర్, డీఐపీఓ కృష్ణయ్య, డీఎస్పీలు నాగభూషణం, రవి, కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాంచన్ దొర అన్న వారే... బంధుకులు పట్టారు

రజాకార్ల దమనకాండ
స్థావరాలుగా రాచకొండ గుట్ట

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

బాంచన్ నీ కాల్మొక్త దొర అన్నవారే కన్నెర్ర చేసి కాలర్ పట్టి ఖబర్దార్ అని తిరగబడే స్థాయికి ఈ ప్రాంతం ప్రజా ఉద్యమాలకు ఊతమిచ్చింది.ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగం వల్ల పరాయి పాలనకు తెరపడింది. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రజలకు మాత్రం రాలేదు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సంస్థానం విలీనమైంది. అంతకు ముందు తెలంగాణలో అరాచకం, బానిసత్వం పెచ్చు మీరింది.బ్రిటిష్ తెల్లదొరలు దేశాన్ని వదిలి వెళ్ళినా వారి పాలనలో హైదరాబాద్ సంస్థానాన్ని ఏలిన నైజాంలు మాత్రం వెళ్లకుండా స్వతంత్రుడనని ప్రకటించుకున్నారు. నైజాం నవాబులు హైదరాబాద్ సంస్థానాన్ని తన గుప్పిట్లో పెట్టుకుని తెలంగాణ ప్రజలను పీడించ సాగారు. అతని తొత్తులైన దేశ్ పాండే, సర్ దేశ్ ముఖ్, జాగిర్దారులు చేసిన దౌర్జన్యాలకు ప్రజలు బెంబేలెత్తిపోయారు. ధన మాన ప్రాణాలను కోల్పోయారు.ఎదురు తిరిగిన వారిని పిట్టలు కాల్చినట్టు కాల్చేవారు. నైజాం నవాబు ఉద్యోగులు పోలీసులకు, రజాకార్లకు తోడై ప్రజల రక్తాన్ని జలగల పీల్చి పిప్పి చేశారు.

రజాకార్ల దమనకాండ


భారత యూనియన్‌లో హైదరాబాదును విలీనం చేయడానికి ససేమిరా అంగీకరించని నైజాం నవాబుల పాలనలో రైతులు,పాలేర్లు,కూలీలు ప్రజలు బానిసలయ్యారు. రైతులకు అవసరమైన సమయంలో అప్పులు ఇచ్చి దానికి వడ్డీ చక్రవడ్డీ కలిపి వసూలు చేసేవారు. ఇదేమని ప్రశ్నిస్తే వారిని చిత్రహింసలు పెట్టేవారు. మహిళలపై అత్యాచారాలు చేసేవారు. ప్రతిఘటించిన వారిని నిట్ట నిలువునా కాల్చి చంపేవారు. భువనగిరి తాలూకా నుండి జమిందార్ ఖాజాపాష రజాకార్ల సాయంతో గ్రామాలను ముట్టడించి దోచుకోవడం ప్రారంభించారు.వేలాది ఎకరాల భూమిని ఆక్రమించుకున్నాడు. బీబీనగర్ గ్రామాన్ని పూర్తిగా దోచుకున్నాడు. ఎదురు తిరిగిన ఎందరినో చంపాడు. అనంతరం ఆ గ్రామాన్ని అగ్నికి ఆహుతి చేశాడు. నైజాం పాలకుల దమనకాండ కు విసుగెత్తిన తెలంగాణ ప్రజలు తిరగబడ్డారు. అనగదొక్కబడిన రైతన్న సేద్యం వదిలి సాయుధుడు అయ్యాడు. ఈ దశలోనే కమ్యూనిస్టులు ప్రజా ఉద్యమాలను ప్రారంభించారు.ప్రతి పల్లెలో తిరిగి పల్లె సుద్దుల ద్వారా ప్రజలను సమరోన్ముక్కులను చేశారు. కమ్యూనిస్టులు గెరిల్లా దళాలను ఏర్పాటు చేశారు. నైజాం దళాల పై తిరగబడ్డారు.నైజాం దళాలు గుర్రాలపై



గ్రామాలకు వస్తుండగానే మహిళలు కళ్లల్లో కారం చల్లేవారు. రోకలితో కొట్టేవారు. ఆయుధాలు లేని ప్రజలు వడిసెల రాళ్లతో గురి చూసి కొట్టేవారు. రజాకార్లను ఎదుర్కొనడానికి ప్రజలు ఆయుధాలను పట్టుకోవడం తప్పలేదు. ఆయుధాల కోసం యాదగిరిగుట్ట పరిధిలోని వంగపల్లి రైల్వే స్టేషన్ పై,మామిళ్లగూడెం పోలీస్ స్టేషన్ పై దాడి చేసి ఆయుధాలను సమకూర్చుకున్నారు. అడ్డగూడూరు, బిక్కపల్లి మామిడి తోటలోని క్యాంపు లపై దాడి చేశారు.

స్థావరాలుగా రాచకొండ గుట్ట

తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట దళాలకు రాచకొండ గుట్టలు స్థావరాలగా ఉండేవి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రజాకార్లపై దాడి జరిపిన సాయుధ గెరిల్లా దళాలు రాచకొండ గుట్టల్లోనే తల దాచుకునేవారు.రాచకొండ గుట్టలోని పెండ్లికొండ గుట్టపై కే.కృష్ణమూర్తి పెళ్లి జరిగినందున ఆగుటకు పెండ్లికొండ అనే పేరు వచ్చింది. అప్పటి కమ్యూనిస్టు నాయకుడు బొమ్మగాని ధర్మ బిక్షం ఆధ్వర్యంలో రాచకొండలోని నెల్లాంపహాడ్ ప్రాంతంలో పేదలు వందలాది ఎకరాల భూమిలో ఎర్రజెండాలు పాతి భూమి ఆక్రమించుకున్నారు. మండలంలోని పుట్టపాక కేంద్రంగా నరహంతక రజాకార్ల మూకలు సాగించిన



అరాచకాలను కమ్యూనిస్టు దళాలు ప్రతిఘటించాయి. ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు నాయకులైన నంద్యాల శ్రీనివాస్ రెడ్డి,ఎలమంద, జంగారెడ్డి నాయకత్వంలో పుట్టపాక లో నిర్వహించిన వందలాదిమంది రజాకార్ల క్యాంపుపై దాడి చేశారు. రజాకార్లను అదే ఇంట్లో బంధించి నిప్పంటించారు. ఈ చర్య రజాకార్లలో తీవ్రభయాన్ని పుట్టించింది. ప్రజలకు ఆత్మస్థైర్యాన్ని నింపింది. వాళ్ల పెల్లి గ్రామంలో జరుగుతున్న రజాకార్ల ఆగడాలను మట్టుపెట్టేందుకు కమ్యూనిస్టు దళాలు వ్యూహం పన్నాయి. వాయిలపెల్లి గ్రామాన్ని లూటి చేసేందుకు వచ్చిన రజాకార్ల గుంపుపై కమ్యూనిస్టు దళం దాడి చేసింది. కొంతమంది రజాకార్లను చంపింది. గుండ్రాంపల్లిని కేంద్రంగా చేసుకొని నారాయణపురం, మునుగోడు, చండూరు ప్రాంతాల్లో రజాకార్లు వీర విహారం చేశారు. ప్రజా కంఠకునిగా మారిన పాశం పుల్లారెడ్డిని కమ్యూనిస్టులు హతమార్చి మునుగోడు మండలం కొంపెల్లి గ్రామంలో ఖననం చేశారు. ఒకరోజు రాచకొండ గుట్టల్లో సమావేశమైన సాయుధ దళాలకు అన్నం పెట్టిన వాడే ద్రోహం తలపెట్టాడు. రాచకొండలో కమ్యూనిస్టు సాయిధరాలు సమావేశమైనట్టు యూనియన్ మిలిటరీ సైన్యానికి సమాచారమిచ్చాడు. దీంతో యూనియన్ మిలటరీ సైన్యం రాచకొండ గుట్టలను చుట్టుముట్టాయి. అప్పటి సాయుధ గిరిల్ల యోధులైన గుప్తా సీతారాంరెడ్డి, డాక్టర్ రాజ బహదూర్, పైల రామచంద్రారెడ్డి, కే.కృష్ణమూర్తి లు సైన్యం చేతికి చిక్కారు. వారిని నెల రోజులపాటు పలు చిత్రహింసలకు గురి చేశారు. గుత్తా సీతారాంరెడ్డి,పైళ్ల రామచంద్రారెడ్డి లను రాచకొండ గుట్టల్లోకి తీసుకుపోయి కాల్చి చంపారు. ఆయన జ్ఞాపకార్థం పుట్టపాకలో స్మారక స్థూపం నిర్మించారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- జీపీవర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



జీపీకార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం ఆ యూనియన్ నల్గొండ జిల్లా కమిటీ సమావేశం నల్గొండ దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు 34 రోజులుగా సమ్మె చేస్తే ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి కార్మికులు చస్తే వచ్చే సర్క్యులర్లు ఇచ్చింది తప్ప అమలు చేయలేదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున పోరాటాలను ఉధృతం చేస్తామని, అక్టోబర్ 2 సమ్మె సిద్ధమవుతున్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వ పద్ధతిని మార్చుకోవాలన్నారు. వెంటనే కార్మికులను పర్మినెంట్, వేతనాల పెంపు, కారోబార్ బిల్ కలెక్టర్లకు సహాయ కార్యదర్శిగా నియమించాలని,మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యల్ని గనుక ప్రభుత్వం పరిష్కరించకపోతే ఈనెల 15,16 తేదీల్లో ఎంపీడీవో ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తామని, 25, 26, 27 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని అయినా కూడా ప్రభుత్వం స్పందించకపోతే అక్టోబర్ ఒకటో తేదీ నాడు చలో హైదరాబాద్ నిర్వహిస్తామని అక్టోబర్ 2న సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. యూనియన్ సిఐటియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతేపాక వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పొన్న అంజయ్య, నరుకుడుబిందెల నరసింహ, ఎండి. జహీర్, యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శిలు ఏర్పుల సైదులు, రెడ్డి మల్ల యాదగిరి, మూడవ రమేష్, మంగారెడ్డి, యూనియన్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఇరిగి ఎల్లేష్, కోటయ్య లింగయ్య, జిల్లా విజయ్, కోటేశ్వరరావు, పెద్దమ్మ ఏసోబు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ కాదు..బతికే తెలంగాణ కావాలి

- 40 ఏండ్ల తర్వాత భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా
- సోనియాగాంధీ బహిరంగ సభను జయప్రదం చేయాలి
- ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ - భువనగిరి



బంగారు తెలంగాణ కాదు... బతికే తెలంగాణ కావాలని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక వివేరా హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబం నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్నారు. ఉద్యోగులకు జీతాలు కొన్ని జిల్లాల్లో ఇంకా పడలేదన్నారు. జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల్లో కూడా జీతాలు పడుతున్నాయని ఎద్దేవా చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ పౌరుషం కావాలా, బానిసత్వం కావాలా అని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు . తెలంగాణ దేవత సోనియా హైదరాబాద్ లో నిర్వహించే భారీ బహిరంగ సభలో పాల్గొంటారని అధిక సంఖ్య లో ప్రజలు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. కర్ణాటక లో ఎలాంటి పథకాలు వచ్చాయో ఇక్కడా చేస్తామన్నారు. గతంలో కేసీఆర్ కొంగర కలాన్ లో సభ పెడితే రూ. 500 కోట్లు ఖర్చు పెడితే 4 లక్షల మంది రాలే. ఇప్పుడు సోనియా సభకు 10 లక్షల మంది కంటే ఎక్కువే వస్తారని జోస్యం చెప్పారు. పాలమూరు ప్రాజెక్టు పేరు తో 23 మోటర్లకి ఒక్క మోటార్ రేపు ప్రారంభిస్తున్నారని ఇది ఎన్నికల కోసమే అన్నారు. ఉద్యోగ నియామక నోటిఫికేషన్ లు రద్దు చేశారని మద్యం టెండర్ లు విజయ వంతం చేశారని వచ్చే ఆదాయమే ముఖ్యమా అని ప్రశ్నించారు. మూడు నెలలు కష్టపడి పని చేయాలని కార్యకర్తలను కోరారు. 40 ఏళ్ల తరువాత భువనగిరి కోట పై, ఆలేరు నియోజక వర్గం లో కాంగ్రెస్ జెండా ఎగుర వేద్దామన్నారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, పంజాల రామాంజనేయులు గౌడ్, బీర్ల ఐలయ్య, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఎలిమినేటి కృష్ణారెడ్డి, పటోళ్ల శ్యామ్ గౌడ్ పాల్గొన్నారు.

సోనియమ్మకు తెలంగాణలో ఘన స్వాగతం పలుకుతాం

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు

నవతెలంగాణ -యాదగిరి గుట్ట



ఈ నెల 17న సోనియమ్మకు తెలంగాణలో ఘన స్వాగతం పలుకుతామని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు తెలిపారు. గురువారం యాదగిరిగుట్టలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ కోసం యావత్ సకల జనుల పోరాటం, విద్యార్థుల ఆత్మబలిదానాలు చూసి చలించి తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అన్నారు. అందుకే ఆ మహానాయకురాలికి స్వాగతం పలకడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు . విజయ భేరి సభను విజయవంతం చేసేందుకు పార్టీ నేతలతో జిల్లా కాంగ్రెస్ నేతలు సమన్వయం చేసుకోవాలన్నారు. సోనియా గాంధీ17వతేదీన మీటింగ్ లో '5 గ్యారెంటీ స్కీమ్' పథకాన్ని ప్రకటిస్తారన్నారు. 18న క్యాడర్ అంతా రాష్ట్రంలోని గడప గడపకు వెళ్లి ఈ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఏదేమైనా ఈ ఎన్నికల్లో అవినీతికి కేరాఫ్‌గా మారిన కేసీఆర్‌ను ఓడించి తీరాలన్నారు.తరుచూ తెలంగాణ తెచ్చిన అని చెప్పుకుంటూ కేసీఆర్ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు.ఇచ్చిన మన కాంగ్రెస్ సత్తా ఏందో చూపించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆలేరు నియోజకవర్గం సభ జనసమీకరణ ఇన్‌చార్జి పసుపుల ప్రభాకర్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,ఈరసారపు గిరి గౌడ్,ఎంపీపీలు చీర శ్రీశైలం,తండా మంగమ్మ శ్రీశైలంలో,కౌన్సిలర్లు ముఖ్యర్ల మల్లేష్,మండల అధ్యక్షులు మహేందర్ గౌడ్,యాసా లక్ష్మరెడ్డి,ఎంపీటీసీలు శ్రీనివాస్ యాదవ్,మోహన్ బాబు,రాంరెడ్డి,సర్పంచ్ జన్నాయికోడ్ నాగేష్,యాదగిరిగుట్ట సీనియర్ నాయకుడు భరత్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు బంధరపు బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ నిరాకరించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు గోపయ్య

- దళ ఉప కమాండర్‌గా కీలక సేవలందించిన చిన్నపంగి గోపయ్య

నవతెలంగాణ-సూర్యాపేట



చిన్నతనం నుండే కమ్యూనిస్టు భావాల పట్ల ఆకర్షితులైన చిన్నపంగి గోపయ్య తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దళ ఉపకమాండర్‌గా పనిచేస్తూ నిజాం ప్రభుత్వానికి ఎదురొడ్డారు.సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహాడ్ మండలం చీదెళ్ల గ్రామానికి చెందిన చిన్నపంగి గోపయ్య 1924లో నర్సయ్య,దుర్గమ్మ దంపతులకు జన్మించారు.చిన్నతనం నుండే ధైర్య సాహసాలను ప్రదర్శించడంతో పాటు ఆనాడు గ్రామాల్లోకి వచ్చిన ఎలుగుబంటి ని కూడా ఎదిరించి పోరాడిన యోధుడిగా గోపయ్య పేరుగాంచారు. అతని పోరాట పటిమను గుర్తించిన ఆనాటి వెలిదండ గ్రామానికి చెందిన దళ కమాండర్ మేదరమెట్ల సీతారామయ్య పిలుపుమేరకు దళంలో చేరారు.అనతికాలంలోనే గోపయ్య రజాకార్లపై చూపిన వీరోచిత ప్రదర్శనతో దళ ఉపకమాండర్‌గా ఎదిగారూ.ఈ క్రమంలోనే అనేక గెరిల్లా పోరాటాలు, మల్ల యుద్ధాలు నేర్చుకోవడంతో పాటు తుపాకీ పేల్చడం లో నేర్పరిగా రాటుతేలారు. ఈ క్రమంలోనే ఆయుధాలు సమ కూర్చుకోవడం లో పోలీస్ స్టేషన్లపై తిరుగుబాటు చేయడంలో దిట్టగా పేరుగాంచారు. రజాకార్లకు, పోలీసులకు చిక్కకుండా మారువేషాల్లో తిరుగుతూ సాయుధ పోరాటం కోసం కృషి చేశాడు. ప్రధానంగా ధర్మాపురం, మల్కాపురం, మాచారం, ముకుందాపురం, గీత వారి గూడెం, మల్లారెడ్డి గూడెం, వెలిదండ, నల్లబండ గూడెం, దొండపాడు, రేపల్లె, మఠంపల్లి తదితర గ్రామాలలో తిరుగుతూ సాయుధ పోరాటాన్ని కొనసాగించేవారు. ఈ నేపథ్యంలోనే పటేలు, పట్వారి, జమీందారి, భూస్వాముల విధానాలను ఎండగడుతూ ప్రజలకు అండగా నిలిచారూ. అనంతరం కేంద్ర ప్రభుత్వం గోపయ్య పోరాట పటిమను గుర్తించి ఫ్రీడమ్ ఫైటర్‌గా పెన్షన్ ఇవ్వడానికి ముందుకు రాగా అందుకు ఆయన నిరాకరించారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కోసం పోరాడడం తన హక్కు అని ఇందుకు ఎలాంటి ప్రతిఫలం అవసరం లేదని ఆనాడు అతను పెన్షన్‌ను నిరాకరించి పోరాటయోధులకు ఆదర్శంగా నిలిచారు. అనంతరం కాలానుగుణంగా పుచ్చలపల్లి సుందరయ్య ఇచ్చిన పిలుపు మేరకు సిపిఐఎం పక్షాన పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల మనిషిగా అందరి గుండెల్లో గోపయ్య నిలిచిపోయారు. ఆయనకు ఐదుగురు సంతానం ఉండగా అందులో చిన్న పంగి నరసయ్య 1999 నుండి పూర్తికాలం సీపీఐ(ఎం) కార్యకర్తగా పనిచేస్తూ తండ్రి ఆశయ బాటలో కొనసాగుతున్నారు.

ఓటుపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-అనంతగిరి



నేటి యువత ఓటుపై అవగాహన కలిగి ఉండాలని మండల తహసీల్దార్ రవికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఓటు వినియోగంపై నిర్వహించిన అవగాహనా సదస్సునుద్దేశించి మాట్లాడారు. ఓటు వజ్రాయుధమని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన స్వేచ్ఛాయుత ఓటు హక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. మంచి పరిపాలనకు ఓటు హక్కు ఒక ఆయుధమన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి యువత ఓటు హక్కును ఆన్‌లైన్‌లో చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అనిల్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జానకిరాంరెడ్డి, ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ వెన్నెపల్లి వెంకటేశ్వర్లు, అంగన్వాడీటీచర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- మాజీ ఎమ్మెల్యేఉత్తమ్‌పద్మావతి

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని కల్మల్‌చెర్వుగ్రామశివారులో జరిగిన ప్రమాదంలో చనిపోయిన బిల్ల మనీషా కుటుంబాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా మనీషా భర్త సైదులుతో పాటు కుటుంబసభ్యులను ఆమె ఓదార్చారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరో స ఇచ్చారు. నాలుగు రోజుల క్రితం కల్మల్చెర్వు గ్రామ శివారులో ట్రాక్టర్ పల్టీ కొట్టటంతో బిల్ల మనీషాతో పాటు మరో మహిళ చంద్రమ్మ మరణించారు. ప్రమాదం జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాయపడిన మహిళల విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మనీషా చిత్రపటానికి పూలమాలలేసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రంలో సర్పంచ్ మూలగుండ్ల విజయసీతారాంరెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మీసాలు యోహాన్, పార్టీ మండలవర్కింగ్‌ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి,మాజీ జెడ్పీటీసీ బచ్చలకూరి మట్టయ్య, మాజీ ఎంపీటీసీ గుండ్ల సత్యనారాయణరెడ్డి, మాజి అధ్యక్షులు గుండ్ల ఆదిరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బచ్చలకూరి కృష్ణ, వార్డు సభ్యులు గుండ్ల అనిల్రెడ్డి. అమరవరపు నగేష్, నాయకులు గుండ్రెడి వెంకటరెడ్డి, సీతారాంరెడ్డి, యాతం గోవిందు, అమరవరపు మంగయ్య, బొల్లగాని సైదులు, వీసాల లక్ష్మీనారాయణ, చప్పిడి రాంబాబు, ఆనందరావు, వినోద్, రఘు నాగయ్య, పాపాయ్య, రాంబాబు, సైదులు, రాజు, సైదులు, వెంకన్న పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అంగడి బిక్షపతి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన మల్లం బాబుకు గురువారం 15 ,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సుధా గాని. సువర్ణ , విజయ్,నర్సింలు. బాలయ్య, సోములు,బి. స్వామి, మొగలగాని ఆంజనేయులు, ఏ. కృష్ణ, చంద్రయ్య , ఉప్పలయ్య , బీరయ్య, నవీన్, సాయి, మల్లేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు, లారీ ఢీ

- ఆరుగురికి గాయాలు

నవతెలంగాణ -వేములపల్లి



ఆర్టీసీ బస్సు లారీ ఢీకొని పలువురికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మిర్యాలగూడ నుండి నల్గొండకు 30 మంది ప్రయాణికులతో వెళుతున్న ఆర్టీసీ బస్సు మండల కేంద్రంలో రాగానే ఆగి ఉన్న లారీని అకస్మాత్తుగా వెనుక నుండి ఢీ కొట్టింది. బస్సులో ప్రయాణిస్తున్న ఆరుగురికి స్వల్ప గాయాలు కావడంతో 108 లో మిర్యాలగూడ తరలించారు. ప్రమాదం త్రుటిలో తప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రమాదం చోటుచేసుకుందని ప్రయాణికులు వాపోయారు .కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ

రాములు మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నాగారం

తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ వ్యక్తిగత సలహాదారులైన బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు తండ్రి అయిన కల్లెట్లపల్లి రాములు బుధవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి కల్లెట్లపల్లి రాములు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాములు మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటన్నారు.పరామర్శించిన వారిలో రైతు సమన్వయ సమితి రాష్ట్ర నాయకులు గుంటకండ్ల చంద్రారెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్,జిల్లా నాయకులు మరిపెద్ది శ్రీనివాస్‌గౌడ్,బీఆర్ఎస్ మండల నాయకులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్యగౌడ్, ఎర్ర యాదగిరి, చిల్లర చంద్రమౌళి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని మాచారం గ్రామ ఆవాసం గుడిబండతండాకు చెందిన భూక్యా పద్మ భర్తను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా రాజేష్ అన్న యువసేన సభ్యులు తెలుసుకోని తీసుకురాగా విషయాన్ని ముదిరెడ్డి రాజేష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన ఆయన పద్మకు యూత్ సభ్యుల ద్వారా రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాచారం ఉపసర్పంచ్ భూకానాగయ్య, నవీన్, అనిల్, నాగ, నరేష్, శ్రీనివాస్, హుస్సేన్, నితిన్, రాజేష్ అన్న యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 18 నుండి 22 వరకు జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణబిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని 23 వ వార్డు కౌన్సిలర్ సౌమ్య జానీ డిమాండ్ చేశారు.ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎంఎస్పీ పట్టణ నాయకులు చింత వినయ్‌బాబు మాదిగ అధ్యక్షతన గురువారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయం ఎదుట జరుగుతున్న రిలే నిరాహార దీక్షలలో ఆమె మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి తూరుగంటి అంజన్న, సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, గొడ్డలినర్సయ్య, ఏర్పుల లక్ష్మయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రఅఖిల్, అన్నపూర్ణ, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాదిగ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మారేపల్లి సావిత్ర, బోడ శ్రీరాములు, పుట్టల మల్లేష్, దైద వెంకన్న, దాసరి వెంకన్న, బొజ్జ వెంకన్న, తాటిపాములనవీన్,పద్మ, దైద అనిత, మిద్దె సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్డీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మద్దిరాల

మండలకేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు ఆధ్వర్యంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేట్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాలు వెంకన్న,బొబ్బిలి వెంకన్న, తాల్ల పల్లి సురేష్ ఎల్లేశ్, తీకుల్ల సుధాకర్ రెడ్డి ,బానోత్ శ్రీను, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రిటినేని వినోద్, శ్యామ్, హమీద్, తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తిలో..


మద్దిరాలలో...

తిరుమలగిరి :మండలకేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆర్డీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తుంగతుర్తి నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మెన్ మహ్మద్, హఫీజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, ఎస్టీ సెల్ మండలప్రెసిడెంట్ ప్రేమ్‌ప్రసాద్, ఎస్సీ సెల్ మండలప్రెసిడెంట్ బందెల రవి, కౌన్సిలర్ భాస్కర్, సీనియర్ నాయకులు ధూపటి మల్లయ్య, రాములునాయక్, కన్నెబోయిన మల్లయ్య,కందుకూరి విశ్వేశ్వర్, బర్ల సోమనర్సయ్య తాటిపాముల గ్రామశాఖ అధ్యక్షులు నాయని కృష్ణ , కోటినాయక్‌తండా సర్పంచ్ రామోజీ,రషీద్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ కొత్తపల్లి ఉపేందర్ పాల్గొన్నారు.

తుంగతుర్తి: తుంగతుర్తి మండలకేంద్రంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.దామోదర్‌రెడ్డి నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో ,ఆయురా రోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, నియోజకవర్గ నాయకులు పెద్దబోయిన అజయ్‌కుమార్, కొండ నాగరాజు,ఉప్పుల రాంబాబు,అనోక్,ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నాయక చవితి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-చింతలపాలెం

వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని ఎస్సై హరీష్‌రెడ్డి గురువారం తెలిపారు.మండల ప్రజలకు ముందుగా పోలీస్ వారి తరుపున వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రజలకు, యువకులకు విజ్ఞప్తి మీయొక్క గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసుకునే వినాయక మండపాలకు పర్మిషన్ కొరకు కింద పంపిన లింకును ఓపెన్ చేసి అప్లికేషన్ నింపి, అట్టి అప్లికేషన్ ను మాకు సమర్పించగలరని, గ్రామాలలోని వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని మండపాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. https://policeportal.tspolice.gov.in/index.htm.

రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

నవతెలంగాణ-తిరుమలగిరి



రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని భారతీయ జనతా పార్టీ ఎన్నికల కమిటీ చైర్మెన్ ఈటెల రాజేందర్ అన్నారు. మండల కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గం కార్యవర్గం సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.కేసీఆర్ ప్రభుత్వము రైతుబంధు పేరిట రైతులకు ఎకరానికి రూ.5000 ఇస్తున్నట్టుగా చెప్పుకుంటుందని కానీ అంతకంటే ముందే కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం ఒక ఎకరానికి రూ.9వేలను ఎరువుల సబ్సిడీ రూపేనా అందిస్తుందన్నారు.అంతేగాక అనేక రకాల రైతాంగ సంక్షేమ కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నదని చెప్పారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని వచ్చిన తర్వాత రైతాంగానికి ప్రతి గింజ కొనుగోలు చేస్తుందన్నారు.అంతేగాక తరుగు కేవలం 600 గ్రాముల తీసుకుంటుందని రైతులకు మేలు చేసే అనేక రకాల కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు.బీజేపీ జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్ మాట్లాడుతూ రాష్ట్రంలో తండ్రీ కొడుకులు తోడు దొంగల్లా తయారై రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు.. దేశంలో ఇంత దోపిడీ ప్రభుత్వం ఎక్కడా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల్ని గాలికి వదిలేసారని, కమీషన్లతోనే పాలన సరిపోతుందన్నారు.తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేను చేసిన అభివృద్ధి మాత్రమే ఇప్పటికి ఉందని ఆ తర్వాత ఎవరు కూడా అభివృద్ధి చేయలదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్, కో-కన్వీనర్ కురాకుల వెంకటేశ్వర్లు , జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ పరమేష్ సూచించారు.గురువారం అన్ని రాజకీయ పార్టీల పక్షాల,ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులు ద్వారా ముందుస్తు అనుమతులు తీసుకోవాలని, మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు విద్యుత్ అగ్నిప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద కమిటీకి చెందిన ఇద్దరు రాత్రి వేళలో నిద్రించాలని నిమజ్జనాలు సైతం అన్ని విగ్రహాలు ఒకే రోజు జరిగే విధంగా ఉత్సవ కమిటీని సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ళ జయబాబు, జెడ్పీటీసీ రాపోలు నరసయ్య మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగెండ్ల శ్రీధర్‌బాబు, బీఆర్ఎస్. మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు,సర్పంచ్ నాగరాజు, వెంకటేశ్వర్లు, సుదర్శన్, గురవయ్య,రాజేష్‌పాల్గొన్నారు.

ధాన్యం లారీ బోల్తా

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీ వద్ద ఉదయం తెల్లవారుజామున ఐదు గంటలకు బచ్చన్నపేట నుండి నకిరేకల్ వెళుతున్న లారీ నెంబర్ AP27 TX4991 అను నడుపుతున్న దాని డ్రైవర్ ఎండ్ హుసాముద్దీన్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ, తిరుమలగిరి అంబేద్కర్ నగర్ కాలనీ వద్ద అదుపుతప్పి డివైడర్ పైకి ఎక్కించి బోల్తా పడింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు.ఎస్సై ప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

నవతెలంగాణ-తిరుమలగిరి

అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయకుంటే ఈ నెల 20న బాధితులను ఏకం చేసి తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడుతామని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మల్లెపాకకృష్ణ తెలిపారు. గురువారం ఆయన మున్సిపల్ కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు.అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందకుండా బీఆర్ఎస్ నాయకులకే దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మీ పథకాలు అందుతున్నాయని,ఎమ్మెల్యే తో పాటు నాయకులు చెప్పిన వారికే అమలు చేస్తున్నారని చెప్పారు.ఇప్పటికైనా సంబంధిత ఎమ్మెల్యే స్పందించి నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందించని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపడ్తామని హెచ్చరించారు.

నిజాం నిరంకుశ పాలనకువ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులే

నవతెలంగాణ-హుజూర్‌నగర్

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు అన్నారు గురువారం తెలంగాణ సాయుధ పోరాట ఉత్సవాల్లో భాగంగా ఆనాటి పోరాట యోధులకు అమరవీరుల స్తూపంపై పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగంగా స్వాధీనం చేసుకున్న భూములను పేదలకు పంపిణీ చేసిందన్నారు.సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతుసంఘంజిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, నాయకులు సూర్యనారాయణ, ఎల్లావుల రమేశ్, దొంతగాని సత్యనారాయణ,గుండా రమేశ్, మామిడి వెంకయ్య జడవెంకన్న, సోమగాని కృష్ణ, రస్య వెంకట్‌రెడ్డి, సీహెచ్.సైదులు, జక్కుల రమేశ్, చింతకుంట్ల విజయ, వెంకన్న, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకపోతే బీజేపీతో యుద్ధమే

నవతెలంగాణ-చివ్వెంల

ఈనెల 18 నుంచి జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించక పోతే బీజేపీతో యుద్ధమేనని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి, మండల ఇన్‌చార్జి చెరుకుపల్లి సతీష్ అన్నారు.గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 22 వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాసాని లింగస్వామి, ఆది మల్ల మోహన్, కలకోట్ల సైదులు, ఏడుకొండలు, ప్రభాకర్, రమేష్, సతీష్, వలపట్ల మహేష్, పాలడుగు సైదులు, మామిడి లింగయ్య, హరికృష్ణ, వెంకన్న, భిక్షం, వెంకటేష్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయంసమృద్ధి సాధించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

మహిళలు స్వయంసమృద్ధి సాధించాలని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు.గురువారం మండలపరిధిలో గల స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మండల సమాఖ్య సర్వజన మహాసభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు. స్వయం సహాయక సంఘాలను పటిష్టపరిచి లోన్లు మంజూరు చేస్తూ మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తుందన్నారు.మహిళలను మహారాణులను చేసే ప్రభుత్వానికి,అదేవిధంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు అండగా నిలవాలన్నారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు వీవోఏలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం వీరబాబు, సభ్యులు, అకౌంటెంట్ కవిత, మండల సమాఖ్య అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

చందుపట్ల పద్మయ్యకు పరామర్శ

నవతెలంగాణ-చివ్వెంల

అధిక రక్తపోటుతో పెరాలసిస్ స్ట్రోక్‌కు గురైన బీఆర్ఎస్ నాయకులు చందుపట్ల పద్మయ్యను బీబీగూడెంలోని ఆయన నివాసంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి గురువారం పరామర్శించారు.పద్మయ్య ఆరోగ్యపరిస్థితి గురించి కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు ఉమామహేశ్వర్‌తో ఫోన్‌లో మాట్లాడారు.ఆయుర్వేద మెడిసిన్ ద్వారా పెరాలసిస్‌ను పూర్తిగా నయంచేయవచ్చని చెప్పడంతో పద్మయ్యకు అవసరమయ్యే మందులను వెంటనే పంపించాలని కోరారు. పద్మయ్యకు అన్ని విధాలుగా వైద్యసహాయం అందిస్తానని తెలిపారు. ఆయన వెంట జెడ్పీటీసీ సంజీవ్ నాయక్, పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మాది భిక్షం, ఊట్కూరు సైదులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతలపాటి చినశ్రీరాములు, చింతలపాటి భరత్, మొండికత్తి వెంకటేశ్వర్లు, చిప్పలపల్లి జయశంకర్ తదితరులు ఉన్నారు.

దళిత నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలి


నవతెలంగాణ-నూతనకల్

దళిత నాయకులను అక్రమ అరెస్టులను ఖండించాలని కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి,ఎమ్మార్పీఎస్ నాయకులు చిప్పలపల్లి సందీప్ అన్నారు.గురువారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో అక్రమ అరెస్టులపై నిరసన వ్యక్తం చేస్తూ మాట్లాడారు.నిరసనకు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు నాగంసుధాకర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్తులు చిప్పలపల్లి సందీప్,చిప్పలపల్లి అమర్, చిప్పలపల్లి రాంబాబు,సాయిరెడ్డి, మల్లేష్,ప్రమీల,వీరమ్మ, భిక్షవమ్మ,శాంతమ్మ,పూలమ్మ పాల్గొన్నారు.

తెలంగాణ సాయిధ పోరాట పాలికేక భీమిరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట జిల్లా పోరాటాల ఖిల్లా... కమ్యూనిస్టుల పుట్టినిల్లు కర్విరాల కొత్తగూడెం... పువ్వు పుట్టగానే పరిమళ్లించి నట్లు ఆ బాలుడు భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికి నోరులేని మట్టి మనుస్సుల కోసం ఉదయించిన సూర్యుడిగా వెలుగై నాలుగు దిక్కుల ప్రకాశించారు.వెట్టి బానిసలై బతుకుతున్న బడుగు బతుకుకులకు భరోసా అయ్యితడని..దొరల భూస్వాముల ఆగడాలను ఎదిరించే ఆయుధమై పోరు జెండానై పొలికేక అతడే అయితడని ఎవ్వరూ అనుకోలే.. దొరల, భూస్వాముల ఆగడాలను చూసి ఉగ్రరూపం దాలిచి ప్రళయరుద్రుడై అగ్ని గుండంలోకి ఆయుధం పట్టుకొని దూకాడు...శత్రువు గుండెల్లో సింహ స్వప్నమైనడు... ఆయన ఎవ్వరో కాదు పులి బిడ్డా భీమిరెడ్డి నర్సింహారెడ్డి.... తుంగతుర్తి ప్రాంతం కరవిరాల కొత్తగూడెంలో ఒక భూస్వామ్య కుటుంబంలో పుట్టిన ఐదుగురు సంతానంలో పెద్ద కొడుకు భీంరెడ్డి సాయుధ పోరాటంలో తనతో పాటు ఉద్యమంలోకి ఆయుధం పట్టుకొని అన్న అడుగు జాడల్లో నడిచిన వీర వనిత మల్లు స్వరాజ్యం స్వయానా సోదరి. 15 ఏండ్ల వయస్సులో తన తండ్రి గోరెంట్ల దొరతో రైతుల పక్షాన నిలబడి కలబడిన తీరు బీఎన్‌ను ఎంతో ఉత్తేజపరిచింది.చుట్టు పక్కల గ్రామాలపై ఆ ప్రభావం పడింది.ఇంటికి వచ్చే పేద రైతులు వారిని ఆదరించే తల్లి తాపత్రయం చూసి ఆయనలో అన్యాయం మీద తిరుగుబాటు చేయాలనే బీజం పడింది.నల్లగొండలో చదువుతున్న సందర్భంగా వందే మాతరం నినాదంతో చిన్నతనంలోనే చిగురించిన నాయకత్వ లక్షణాలు... రైతు ఇంటిలో పుట్టినప్పటికి కష్ట జీవుల బాధలు గాధలు, బరువులు, ఆకలి మంటలు కళ్లారా చూసి చలించారు. ఆయన ఇంట్లో మూగ పాలేరు ఉండే వాడు.చాలా బలవంతుడు.నాగలి దున్నడం, గడ్డి వాము వేయడం, బరువులు మోయడం, నారు మోయడం, బీఎన్‌తో సమానంగా చేసేవాడు.ఎందుకో ఒక రోజు నీరసంగా కనిపించాడు. రెండు రోజుల నుండి బువ్వ తినలేదని తెలిసి బీఎన్ చలించారు.అప్పుడు కష్టం చేసే వాళ్లకు తిండి ఎందుకు లేదు...ఎంత కాలం కష్టం చేయాలి, వాళ్ళ భవిష్యత్ ఏంటి, వాళ్ళ పిల్లల సంగతి ఏంటి అనే ప్రశ్నలు పేద ప్రజల పక్షాన నిలబడడానికి ప్రధాన భూమిక అయ్యింది.గోరెంట్ల గ్రామం నుండి దేవులపల్లి వెంకటేశ్వరరావు రహస్యంగా పంపిన కమ్యూనిస్ట్ సాహిత్యం,లెనిన్ రాసిన పల్లెటూరి పేదలకు లేఖ, మాక్సిం గోర్కీ రాసిన అమ్మ నవల ,1942 లో రాజారెడ్డి, తన సోదరి శశిరేఖ, ప్రియంవధతో కలిసి 9వ ఆంధ్రామహాసభకు హాజరైన అనుభవం తనను ప్రభావితం చేసింది.మొదటి సారి కామ్రేడ్ పదం విన్నారు.నిజాం వ్యతిరేక శక్తులందర్ని ఆ సమావేశం పరిచయం చేసింది.అరుట్ల దంపతులతోనూ పరిచయం కుదిరింది.వెట్టిచాకిరితో వృత్తికులాలను భూస్వాములు కట్టుబానిసలుగా చేసింది.స్వంత ఆస్తి లేక పోవడం, పొద్దున లేచిన దగ్గర నుండి నడి రేతిరి దాకా భూస్వాముల ఇండ్లలో పని చేయాలి.కూలీ లేదు తిండి లేదు...అడిగేది లేదు.



అడిగితే బ్రతికి బట్ట కట్టేదిలేదు.తాళ్లు ఉచితం గా గీయడం, బట్టలు ఉచితంగా ఉతకడం... బట్టలు నేయడం, ఉచితంగా వ్యవసాయం చేయడం, ఆడవాళ్లు ఇండ్లలో పని చేయడం, స్వంత పనులంటూ ఉండేవి కావు.ఇదే వెట్టిచాకిరి..ఇదంతా కూడా భీమిరెడ్డి పేద ప్రజల పక్షాన నిలవడానికి కారణమైంది.దేశం మొత్తం స్వాతంత్ర్యం పొందిన సంబురాల్లో ఉంటే తెలంగాణ ప్రాంతం మాత్రం ఇంకా నిజాం ఎలుబడిలోనే ఉంది.మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు దయాదక్షిణ్యాలతో పరిమిత అధికారాలతో మనుగడ సాగించిన నైజాం చక్రవర్తి చివరికి కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలకు తెలనొప్పిగా మారిండు.బ్రిటిష్ కు తొత్తుగా మారిండు. నిజాం రాష్ట్రంలో 2600 మంది జమీందార్లు, జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌లు దేశ్‌పాండేలు ఉండే వారు.ఆధీనంలో 10 వేల గ్రామాలు ఉండేడివి.మొత్తం 5కోట్ల ఎకరాల సాగు భూమి ఉంది .ఇందులో కోటి 50 లక్షలు ఎకరాల భూమి జమీందార్ల కింద ఉంది. అన్ని గ్రామాలపై సర్వహక్కులు వీరికే ఉండేవి.ప్రజలపై పన్నులు వేయడం, అన్ని వర్గాల ప్రజలతో వెట్టి చేయించుకోవడం, దౌర్జన్యం చేయడం... ఎదురు తిరిగితే శిక్షలు వేయడం...పొద్దున దాక పని చేయించుకోవడం, ఒక రకంగా ప్రజలకు ఏ హక్కులు ఉండేడివి కావు.ఈ ప్రభావం అంత బీఎన్ మీద పడింది.తెలంగాణలో అమలు చేస్తున్న లెవ్వి గళ్ళ విధానంపై పోరాటం తొలి పోరాటమైంది.

మొండ్రాయి ఘటన

లంబాడీల పంట పొలాలను కాజేయలని కడారి రామచందర్‌రావు అనే దేశ్ ముఖ్ నిజాం మిలట్రీని గిరిజనగూడెం మీదకు పంపించాడు.అది తెలిసి బీఎన్, దేవులపల్లి, యాదగిరిరావు వెళ్లి లాంబాడీలకు అండగా నిలబడి ధైర్యం ఇచ్చారు. మొండ్రాయి గ్రామంలో భూస్వామ్య గుండాలు ఇది రష్యా కమ్యూనిస్టులకు ఇది రష్యా కాదు రష్యా వెళ్లిపోండంటూ బ్యానర్ కట్టారు.

పాలకుర్తి పోరాటం బీఎన్‌కు స్ఫూర్తినిచ్చిన ఐలమ్మ తెగింపు

పాలకుర్తిలో ఒక సాధారణ మహిళ,తనకున్న రెండు ఎకరాల భూమిలో భర్త కొడుకుతో కలిసి వ్యవసాయం చేసుకుంటూ,వృత్తిని నమ్ముకొని జీవిస్తుంది...ఇసునూరు రామచంద్రారెడ్డి దేశ్‌ముఖ్ ఆగడాలు ఎదిరించి తన ఇంటినే పార్టీ కార్యాలయంగా మార్చింది.దొరల ఆగడాలు ఎదిరించి గ్రామం నడిబొడ్డున ఆంధ్రా మహాసభ ఆధ్వర్యంలో ఆరుట్ల రామచంద్రారెడ్డి రాకతో పెద్ద సభ, వేలాది మంది జనం చుట్టూరా గ్రామాల పెద్దఎత్తున వచ్చారు.సహించలేని విసునూరు గూండాలు ఆరుట్లపై హత్యాప్రయత్నం చేశారు.ఐలమ్మ భర్త, కొడుకు గూండాలపై ఒకే పెట్టున దూకి అడ్డుకున్నారు. కానీ జరగాల్సిన సభ ఆగిపోయింది.ఐలమ్మ ధైర్యం, తెగింపు, పోరాడే తత్వం గూండాలకు కంటగింపుగా మారింది ఎలాగైనా పొలం కాజేయలని కుట్ర, బెదిరింపులు, దౌర్జన్యం, ఒకటేమిటి అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశారు. కామ్రేడ్ బీఎన్ దళం పాలకుర్తి చేరి పొలం కోసి ఇంట్లో పోసి అడ్డొచ్చిన విసునూరుగూండాలను తరిమి కొట్టారు.ఈ పరిస్థితి దొరకు నిద్రపట్టలే, చుట్టూరా ఉన్న చిన్న చితక దొరలు, గుండాలను ఊరు చుట్టూ పెట్టుకుంది.బీఎన్ దళం, కొంతమంది వాలంటీర్స్ అన్నీ ప్రాంతాల నుండి వచ్చిన ఎర్రసైన్యం పెద్దఎత్తున దొర గడి ముందు పెద్ద ఊరేగింపు...ఎర్రజెండా జిందాబాద్, వెట్టి చాకిరి పోవాలి, దున్నేవానికే భూమి వంటి నినాదాలతో సాగుతున్న ఊరేగింపుపై గూండాలు దొంగ చాటుగా గురిపెట్టి కాల్చారు.యువ నాయకుడు కొమురయ్య గుండెకు తూటా దిగి నెలకొరిగారు.తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య మరణంతో కామ్రేడ్ బీఎన్ ఉద్రుక్తుడై సింహాల నలువైపులా గర్జించారు.పారిపోతున్న విసునూరు దొరల కచడాల వెంటబడి దొరికినోన్ని దొరికినట్టేగురిపెట్టి చావగొట్టారు.ఒకటి కాదు రెండు కాదు ఎక్కడెక్కడా అన్యాయం జరిగినా దొరగాల ఆగడాలు జరిగిన బీఎన్ సెంట్రల్ దళం దిగాల్సిందే.బీఎన్ ఎన్నో చిత్రహింసలకు గురయ్యారు.జైలు జీవితం గడిపారు.ప్రాణాపాయ స్థితి నుండి క్షణాల్లో తప్పించున్నారు.పాత సూర్యాపేట, కోటపహాడ్ అనేక పోరాట ఘట్టాల్లో స్వయంగా న్యాయకత్వం వహించారు.తన చెల్లెలు మల్లు స్వరాజ్యంకూడా చేరి ఆసాంతం అన్న బాటలో నడిచింది. దేవులపల్లిని తన గురువుగా ప్రకటించారు. ఆయన పోరాటం అనంతరం మూడుసార్లు ఎంపీగా , రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిచారు.ఎడారిగా మారిన తుంగతుర్తి, సూర్యాపేట,జనగామ ప్రాంతాలకు పోచంపాడు రెండవ దశ కాలువనీళ్ల కోసం ఎన్నో పోరాటాలు చేశారు.చట్ట సభల్లో పాలకుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు.శ్రీరామ్‌సాగర్ రెండవ దశ కాలువకు తను ఎంపీగా ఉండగానే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో తిరుమలగిరి వద్ద ప్రగతినగర్ లో శంకుస్థాపన చేయించిన ఫలితంగానే వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా జలయజ్ఞం పేరుతో శ్రీరామ్ సాగర్ రెండోదశకు కాలువలు తీయించడంలో బీఎన్ త్యాగం ఎంతగానో ఉంది.నేను బతికి ఉండగానే కాలువనీళు చూడాలని,ఈ ప్రాంతంలో ప్రతి ఎకరం పచ్చని పంట పొలాలుగా ఎదగాలనే కల నిజమైంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లో గోదావరి నీళ్లు వచ్చాయి.ప్రతి బీడు భూమి మాగాణి అయ్యింది.రైతు కళ్ళల్లో ఆనందం చూస్తున్నామంటూ భీమిరెడ్డి ఎర్రజెండా పట్టుకొని ప్రజలను సమీకరించి ఎన్నో ఏండ్లుగా ఉద్యమాలు చేసిన కారణంగానే ఈరోజు మనం చూస్తున్న కాలువలు. భీమిరెడ్డి తన కోసం కాకుండా ప్రజల కోసం బతికారు... చివరిదాకా కూడా అతి సామాన్య జీవితం గడిపారు.ఒక్కసారి సర్పంచ్ అయ్యినోడికి భూమి మీద కాలు నిలవడం లేదు.ఆస్తి అంతస్తుల కోసం కాకుండా తనకున్న ఆస్తిని కూడా ప్రజా ఉద్యమాలకు దారబోసిన వ్యక్తి.చివరి అంకంలో ఆయన సూర్యాపేటలో 'రిక్షా"లో కూడా తిరిగారు.అతి సామాన్యమైన జీవితం గడిపిన భీంరెడ్డి నీతి నిజాయితీకి నిలువెత్తు విగ్రహం.అదేవిధంగా ఎంతోమందికి ఇప్పటికీ కూడా ఫ్రీడమ్ ఫైటర్ పెన్షన్ వస్తుందంటే అది బీఎన్ కృషి అనే చెప్పొచ్చు.సమాజంలో అందరికి సమానమైన అవకాశాలు రావాలని అది కమ్యూనిజం వల్లనే సాధ్యం అవుతుందని చివరిదాకా ఆదర్శగా కమ్యూనిస్టుగానే బతికారు. సామాజిక ఉద్యమానికి సూర్యాపేట కేంద్రంగా జరిగిన ఉద్యమానికి పురుడు పోసిండు.అలాంటి త్యాగాల చరిత్ర కలిగిన వీరుడు మరణం సామాజిక ప్రజా ఉద్యమాల కు తీరని లోటు.తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా శ్రీరామ్ సాగర్ కాలువకు భీమిరెడ్డి నర్సింహారెడ్డి పేరు పెట్టి తెలంగాణ సాయుధ పోరాటానికి చిహ్నంగా నిలబెట్టాలని ఈ సందర్భంగా కోరుకుందాం. ఆయన ఆశయాలు సాధించిన వాళ్లమవుతాం.ఇప్పటికే కొంతమంది మహనీయుల పేర్లు యూనివర్సిటీలకు, జిల్లాలకు, ప్రాంతాలకు పెట్టారు.ఎంతో చరిత్ర కలిగిన మహనీయుని పేరు శ్రీరామ్‌సాగర్‌కు పెట్టి తెలంగాణ ప్రభుత్వం తన నిజాయితీని నిలబెట్టుకోవాలని ఆశిద్దాం... జోహార్ కామ్రేడ్ బీఎన్.



నాగమ్మకు మంత్రి నివాళులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని అనంతారం బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కట్ల నాగార్జున భార్య కట్ల నాగమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు గురువారం మృతిచెందగా ఆమె మృతదేహానికి మంత్రి జగదీశ్‌రెడ్డి పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా ఇటీవల మరణించిన మామిడి గోపయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్, జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతి పరంధాములు, పీఏసీఎస్ చైర్మెన్ నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, మండల ఉపాధ్యక్షులు దంతాల వెంకన్న, పొదిల నాగార్జున, సర్పంచులు బిట్టు నాగశ్వరరావు, ధనియాకుల సత్యనారాయణ, చెన్ను శ్రీనివాసరెడ్డి, నెమ్మాది నగేష్, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, షేక్ మస్తాన్, యూత్ నాయకులు ప్రణయ్, వార్డుసభ్యులు జింకల నాగార్జున, నెమ్మాది నరేష్, జగన్, మీసాల లింగయ్య, వగ్గు గోపి, జడ వీరయ్య, నర్సయ్య, రాజు, అరవింద్, శ్రీను, బాలుమల్లు రవియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

టెట్‌కు సర్వం సిద్ధం

- 101 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- పేపర్ వన్ కు 12423 మంది, పేపర్ 2 కు 11399 మంది హాజరుకానున్నారు
- నిమిషం నిబంధన అమలు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ కు సర్వం సిద్ధమైంది. జిల్లా వ్యాప్తంగా పేపర్ వన్ కు 12,423, పేపర్ 2 కు 11399 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. 45 నిమిషాల ముందే పరీక్ష కేంద్రంలోకి చేరుకోవాలని ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని అధికారులు స్పష్టం చేశారు. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఎస్జిటి ఉద్యోగాలకు అర్హత కోసం పేపర్ 1, 6 నుండి 8వ తరగతి బోధించే స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలకు పేపర్ 2 నిర్వహించనున్నారు. పేపర్ 1 ఉదయం 9:30 నుండి 12వరకు, మధ్యాహ్నం 2. 30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పేపర్ 2 పరీక్ష జరగనుంది.

పరీక్షా కేంద్రాలు.. చీఫ్ సూపరింటెండెంట్ ల నియామకం..

జిల్లా వ్యాప్తంగా టెట్ పరీక్షకు 101 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పేపర్ 1 కు 52 పరీక్ష కేంద్రాలను, పేపర్ 2 కు 49 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశారు. పరీక్షల నిర్వహణ కోసం 52 మంది చీఫ్ సూపర్డెంట్లు, 52 మంది డిపార్ట్మెంటల్ అధికారులను వారితోపాటు సెంటర్ కు 3 గురు చొప్పున 156 మంది హాల్ సూపరింటెండెంట్ లను, సెంటర్ కు 11 చొప్పున 572 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు, మంచినీరు తదితర ఏర్పాట్లను చేసినట్లు వివరించారు.

నిబంధన అమలు...

పరీక్షా కేంద్రానికి 45 నిమిషాల ముందే చేరుకోవాలని నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదని అధికారులు స్పష్టం చేశారు. పరీక్షా సమయం ముగిసే వరకు బయటకి అనుమతించరని తెలిపారు. బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తోనే సమాధానాలను దిద్దాలని అధికారులు తెలిపారు. మొబైల్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. తాజా నిబంధన ప్రకారం టెట్ ఉత్తీర్ణత జీవితకాలం వర్తిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ఈసారి ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేస్తుండడంతో ఈసారి టెట్ కు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.

మహిళా భవనం నిర్మాణానికి నిధుల మంజూరుపట్ల హర్షం

నవతెలంగాణ- ఆలేరు టౌన్



ఆలేరు పట్టణం లో మహిళా భవనం నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు మంజూరు చేయడంపట్ల పట్ల టిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు సీసా మహేశ్వరి గురువారం ఒకప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వ విప్;,ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి.సునీత మహేందర్ రెడ్డి, మహిళా సాధికారతకై, మహిళల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే హయాంలో ఆలేరు ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని, మహిళా సంక్షేమం కోసం,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, మహిళా సంక్షేమ ధ్యేయంగా అనేక పథకాలు మహిళలకు అందిస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్ ని తెలిపారు.రానున్న ఎన్నికల్లో ఆలేరులో మరోసారి గులాబీ జెండా ఎగరవేసి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరుస్తామని ధీమా వ్యక్తం చేశారు.